# <u>సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.17-04-2021 శనివారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ I/c,
విజయవాడ, తేది.09-04-2021. విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/1- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

2/2- విజయవాడ నగరపాలక సంస్థ నందలి 23వ డివిజన్ గవర్నర్ పేట నందు నగర నడిబొడ్డున గల సి.వి.ఆర్ షాపింగ్ కాంప్లెక్స్ ను 2002వ సంవత్సరము నందు నిర్మించుట జరిగినది. ప్రస్తుతము వున్న కాంప్లెక్స్ కేవలం సెల్లార్ పార్కింగ్ కొరకు మరియు గ్రౌండ్ ఫ్లోర్ 40 షాపులు నిర్మాణము జరిగియున్నది.

అధికారుల ఆదేశముల మేరకు విజయవాడ నగరపాలక సంస్థ ఆర్థికాభివృద్ధి కొరకు మరియు భవిష్యత్తు అవసరముల దృష్ట్యా మొదటి అంతస్తు షాపుల నిర్మాణము కొరకు అంచనాలు తయారు చేయబడినవి.

ఈ ప్రతిపాదిత మొదటి అంతస్తు నిర్మాణము నందు తూర్పు వైపు 22 షాపులు మరియు పడమర వైపు 24 షాపులు వెరసి మొత్తము 46 షాపులకు (ఒక్కొక్క షాపు సైజు 3.35m x 5.10m) అంచనాలు రూ.156.17 లక్షలకు తయారు చేయబడినవి.

| Sl.No. | Name of the Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of 1st Floor Building on CVR Shopping Complex in Governorpet in 23rd Division | 156.17 |

కావున పైన తెలుపబడిన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణమునకు అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదము మరియు e-ప్రొక్యూర్మెంట్ పద్దతిన టెండర్లు పిలుచుటకు ప్రతిపాదన ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc. E11-100633/2021)

3/3- విజయవాడ నగరపాలక సంస్థ వర్కు డివిజన్-3 పరిధిలో హైటెన్షన్ లైన్ రోడ్డు కరెన్సీ నగర్ మెయిన్ రోడ్డు నుండి ఏపిఐఐసి కాలనీ మెయిన్ రోడ్డు వరకు తారు రోడ్డు నిర్మాణం జరిగినది. మరియు ఏపిఐఐసి కాలనీ మెయిన్ రోడ్డు నుండి గురునానక్ కాలనీ మెయిన్ రోడ్డు వరకు స్థల వివాదాలు మరియు ఆటంకములు వుండుట వలన రోడ్డు నిర్మాణం జరిగియుండలేదు మరియు హైటెన్షన్ రోడ్డు ట్రాఫిక్ మళ్లించుటకు ప్రధాన రహదారి.

కావున ఇందు నిమిత్తం ఎగ్జిక్యూటివ్ అధికారివారు హైటెన్షన్ రోడ్డు ఏపిఐఐసి కాలనీ మెయిన్ రోడ్డు నుండి గురునానక్ కాలనీ మెయిన్ రోడ్డు వరకు వున్న ఆటంకములను మరియు స్థల వివాదములను పరిష్కరించి తారు రోడ్డు వేయవలసిందిగా చీఫ్ ఇంజనీర్ గారికి, సిటి ప్లానర్ గారికి ఆదేశములు ఇవ్వటం జరిగినది.

ఇందు నిమిత్తం చీఫ్ ఇంజనీర్ గారు, సిటి ప్లానర్ గారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గారు మరియు స్థల యజమాని గారితో ఏపిఐఐసి కాలనీ మెయిన్ రోడ్డు నుండి గురునానక్ కాలనీ వరకు వున్న రోడ్డును పరిశీలించి స్థల యజమాని గారితో చర్చలు జరిపి ఆ రోడ్డు వేయుటకు అనుమతి కోరియున్నారు.

కావున ఇందు నిమిత్తం ఎగ్జిక్యూటివ్ అధికారి వారి ఆదేశాలు అనుసరించి ఏపిఐఐసి కాలనీ మెయిన్ రోడ్డు నుండి గురునానక్ కాలనీ మెయిన్ రోడ్డు వరకు ఈ క్రింది విధముగా తెలుపబడిన పనులు, ఆయా పనులకెదురుగా చూపబడిన అంచనాల విలువ ప్రకారము ప్రతిపాదనలు తయారు చేసి కౌన్సిల్ వారి ముందువుంచడమైనది.

| S. No | Div no | Name of the work | Est. Amount in Lakhs |
|---|---|---|---|
| 1 | 2 | Providing B T Road with hot mix process to High Tension Line Road from APIIC Colony main road to Gurunanak colony main road (Besides NAC Kalyanamandapam) in 2nd Division | 106,56,000.00 |
| | | **Total** | **106,56,000.00** |

పైన తెలుపబడిన పనులు చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా సదరు పనులు ఆయా పనులు ఎదురుగా చూపబడిన అంచనా విలువల ప్రకారము పరిపాలన ఆమోదము కొరకు కౌన్సిల్ వారి అనుమతి కోరడమైనది. సదరు ఖర్చు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి భరించుటకు అనుమతి కోరడమైనది.

(Rc.EE-III-115637/2020)

4/4- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగములో పారిశుద్ధ్య నిర్వహణ కొరకు ప్రస్తుతం 571 మంది శాశ్వత వర్కర్లు మరియు 443 డ్వాక్రా/సి.యం.ఇ.పై గ్రూపుల ద్వారా 3274 మంది వర్కర్లు విధులు నిర్వహించడం జరుగుచున్నది.

ప్రభుత్వము వారి ఉత్తర్వులు ప్రకారం యాక్ట్ 2 ఆఫ్ 1994 ప్రకారం ది.25-11-1993 నుండి శాశ్వత వర్కర్ల నియామకంపై నిషేధం ఉన్నందున, వర్కర్ల నియామకం జరుగుట లేదు. విజయవాడ నగరపాలక సంస్థ యందు 1495 శాశ్వత వర్కర్ల పోస్టులు మంజూరు కాబడియుండగా ది.31-10-2020 నాటికి రిటైరుమెంట్లు, చనిపోయినవారు, పదోన్నతి పొందిన వారు పోగా కేవలం 571 మంది వర్కర్లు మాత్రమే పని చేయుచున్నారు.

విజయవాడ నగరంలో మొత్తము 64 శానిటరీ డివిజన్లు కలవు. దీనికి అదనముగా 6 మలేరియా డివిజన్లు, 1 వెటర్నరి డివిజన్ మరియు 3 నైట్ శానిటేషన్ డివిజన్లు కలవు. 2011 జనాభా లెక్కల ప్రకారం నగరం యొక్క జనాభా 10.63 లక్షలు. విజయవాడ నగరం రోజురోజుకు విస్తరిస్తున్నందున, అలాగే క్రొత్తగా కాలనీలు, షాపింగ్ మాల్స్, కాలేజీలు, ఆసుపత్రులు, సినిమా హాళ్ళు మున్నగునవి ఏర్పడినందున, సదరు ప్రదేశములలో కూడా ప్రతినిత్యం పారిశుద్ధ్య పనులు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా నిర్వహించవలసియున్నది.

ప్రతి శానిటరీ డివిజన్ యందు ప్రతినిత్యం అనారోగ్య కారణముల చేతను, గైరుహాజరు మరియు ఇతర వ్యక్తిగత కారణముల చేతను 300 నుండి 400 మంది వరకు విధులకు హాజరు అగుట లేదు. అందుచేత డివిజన్లలో పారిశుద్ధ్య పనులు కుంటుపడుచున్నవి. సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ రూల్స్-2016 ప్రకారం ఇంటి వద్ద నుండి సేకరించిన చెత్తను తడి మరియు పొడి చెత్తగా విభజించి డంపింగ్ యార్డుకు తరలించవలసియున్నది.

కావున, విజయవాడ నగరములో ఎటువంటి పారిశుద్ధ్య పనులకు అంతరాయము జరుగకుండా ప్రతినిత్యం జరుగునట్లుగా చేయుటకు గాను అదనముగా 150 మంది వర్కర్లను అవుట్ సోర్సింగ్ పద్ధతిపై నియమించుకొనుటకు గాను అందులకు గాను ప్రభుత్వము వారి అనుమతి కోరుటకుగాను కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీస్ సూచన చదవడమైనది.

(Rc.F15-120498/2020)

5/5- విజయవాడ నగర అభివృద్ధిలో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ చేపట్టిన రోడ్లు విస్తరణలో నెహ్రు రోడ్డు 60'-0 అడుగులుగా విస్తరణ చేయటమైనది. సదరు రోడ్డు విస్తరణలో స్థల/భవన యజమానులు కోల్పోవు స్థలమునకు విస్తరణ సమయములో గల ప్రభుత్వ నిబంధనలకు లోబడి TDR బాండ్లు మరియు రోడ్లు & భవనాలు డిపార్టుమెంటు వారిచే కోల్పోయిన భవన నిర్మాణ అంచనా విలువ ప్రకారము నష్టపరిహారము గౌరవ కౌన్సిల్ వారిచే ఆమోదించబడిన తీర్మానము ప్రకారము చెల్లించుట జరుగుచున్నది.

నెహ్రు రోడ్డు విస్తరణలో భాగంగా శ్రీ అప్పికొండ త్రినాథరావు గారి స్థలము డోరు నెంబరు 12-5-17 & 18 లో 46.87 చ.గజముల స్థలము మరియు రోడ్లు & భవనాలు డిపార్టుమెంటు వారిచే భవన నిర్మాణ నష్ట పరిహారము రూ.11,15,964/- గా అంచనా విలువ నిర్ధారించబడినది.

సదరు స్థలమును ది.03-07-2017 లో శ్రీ వాండ్రాసి సత్యనారాయణ మరియు మధుసూధన రావు గారి పేరున డాక్యుమెంట్ నెంబరు: 6967/2017 ద్వారా 84.33 చ.గ స్థలమును గాంధీనగర్ సబ్ రిజిస్ట్రారు వారి ద్వారా రిజిస్ట్రేషన్ చేయబడినది. శ్రీ అప్పికొండ త్రినాధరావు గారు ది.15-10-2017 న పరమపదించినారు.

ప్రస్తుత స్థల యజమానులు శ్రీ వాండ్రాసి సత్యనారాయణ & మధుసూధన రావు లపై శ్రీ అప్పికొండ త్రినాధరావు గారి భార్య అయిన శ్రీమతి అప్పికొండ రమాదేవి గారు సదరు రోడ్డు విస్తరణ ప్రతిఫలములపై కోర్టు ను WP No. 16894/2016 ద్వారా ఆశ్రయించి తదుపరి రాజీ మార్గంగా కోర్టు కేసులు విత్ డ్రా చేసుకొని సదరు రోడ్డు విస్తరణ ప్రతిఫలములను ప్రస్తుత స్థల యజమానులకు ఇవ్వవలసినదిగా తెలియజేయుట వలన మరియు గౌరవ కోర్టు వారి సూచనల మేరకు ప్రభుత్వ నిబంధనలకు లోబడి TDR బాండు జి.ఓ.ఎం.ఎస్.నెంబరు. 168 ఎం.ఏ ననుసరించి 1:2 నిష్పత్తిలో (46.87x2) 93.74 చ.గజములు మరియు రోడ్లు & భవనాలు డిపార్టుమెంటు వారిచే కోల్పోయిన భవన నిర్మాణ అంచనా విలువ రూ.11,15,964/- ప్రకారము నష్టపరిహారము ప్రస్తుత స్థల యజమానులలో శ్రీ వాండ్రాసి సత్యనారాయణ గారు ది.30-07-2020 న పరమపదించిన కారణంగా రెండవ వారైన శ్రీ మధుసూధన రావు గారికి చెల్లించుట జరిగినది.

కావున గౌరవ కౌన్సిల్ వారి తీర్మానము పొందిన తదుపరి చెల్లించవలసిన భవన నిర్మాణ అంచనా విలువ రూ.11,15,964/-లను కోర్టు కేసు అయినందున సత్వరమే పరిష్కారము చేయవలసి ఉన్నందున వెంటనే చెల్లించుట జరిగినది.

అందువలన గౌరవ కౌన్సిల్ వారికి భవన నిర్మాణ నష్టపరిహారము చెల్లింపు అంశమును దృవీకరించుటకు గాను ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి9-100140/2018)

6/6- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన NTR కమర్షియల్ కాంప్లెక్స్ నందలి మొదటి అంతస్తులో నిర్మించిన షాపులలో ఇంకనూ లీజుకు ఇవ్వవలసిన 43 షాపులకు ప్రభుత్వము వారు G.O.Ms.No.21, M.A. & U.D. (J2) Department dt.18-01-2013 నందు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారము నిర్మాణము చేయబడిన ఏరియా మరియు నిర్మాణమునకు అయిన ఖర్చు ప్రాతిపదికన లెక్కించగా గుడ్ విల్ అప్ సెట్ వాల్యూ చ.అ.కు రూ.2,454.44 పై. లుగా మరియు రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారు నిర్ణయించిన ప్రకారము సదరు కాంప్లెక్స్ ప్రాంతము నందు గల స్థలము విలువ నందు 10% గా గల మొత్తమును నిర్మాణము చేసిన ఏరియాకు లెక్కించగా చ.అ.కు నెలకు అద్దె రూ.1,010.18 పై. లుగా వచ్చినందున సదరు రేట్ల ప్రకారము గుడ్ విల్ అప్ సెట్ వాల్యూ మరియు అద్దె నిర్ణయిస్తూ (గుడ్ విల్ మరియు అద్దె లెక్కింపు పత్రములను జత చేయడమైనది) ప్రస్తుతము ఖాళీ గా వున్న 43 షాపులకు టెండర్-కం-ఓపెన్ ఆక్షన్ నిర్వహించుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.N3-135579/2016)

7/7- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 23వ డివిజన్, కృష్ణలంక నందు అంబేద్కర్ పార్కులో నూతనముగా నిర్మించిన కర్మల భవనమును లీజుకి యిచ్చు నిమిత్తము G.O.Ms.No.21, MA & UD (J2) Department, D.18-01-2013 ప్రకారము ఒక సంవత్సరమునకు లీజు అద్దె అప్ సెట్ వాల్యూను రూ.5,06,730/-లుగా నిర్ణయించి, ది.08-01-2020న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించగా అందు, శ్రీ యం.శ్రీనివాసరావు రూ.8,09,999/-లు హెచ్చు మొత్తము ఆఫర్ చేసి, EMDగా చెల్లించిన రూ.1,26,683/-లు మినహా మిగిలిన మొత్తమును చెల్లించనందున, టెండరు నిబంధనల ననుసరించి సదరు మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ నిధులకు జమ చేసి టెండరును రద్దు పరచడమైనది. రెండవ పర్యాయము ది.25-06-2020న మరియు మూడవ పర్యాయము ది.27-10-2020న టెండరు-కం-బహిరంగ వేలము ప్రకటన ఇవ్వగా, ఎవ్వరూ పాల్గొని యుండలేదు. ప్రస్తుతము, రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారు సదరు కర్మల భవన ప్రాంతము నందు నిర్ణయించిన మార్కెట్ విలువ ప్రకారము సాంవత్సరిక అద్దె అప్ సెట్ వాల్యూను రూ.5,69,240/-లుగా నిర్ణయిస్తూ (అద్దె అప్ సెట్ వాల్యూ లెక్కింపు పత్రము జత పరచడమైనది) ఆ విధముగా మరలా టెండరు-కం-బహిరంగ వేలము ప్రక్రియ ద్వారా లీజుకు ఇచ్చుటకుగాను కౌన్సిల్ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.N4-133253/2019 – E.No.815397)

8/8- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వాంబే కాలనీ 'D' బ్లాక్ నందు నూతనముగా కళ్యాణ మండపమును గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తులతో నిర్మించబడి మొదటి అంతస్థును వార్డు సచివాలయము కొరకు కేటాయించడమైనది. ప్రస్తుతము వార్డు సచివాలయము వేరే భవనమునకు మార్చబడినందున కళ్యాణ మండపము గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు ఖాళీగా వున్నవి.

వాంబే కాలనీ కళ్యాణ మండపము లీజుకు ఇచ్చు నిమిత్తము G.O.Ms.No.21, MA & UD (J2) Department, D.18-01-2013 ప్రకారము అప్ సెట్ వాల్యూ రూ.18,63,825/-లుగా లెక్కించబడి, ఆ ప్రకారము ఒక సంవత్సరమునకు లీజు అద్దెగా రూ.18,63,825/-లు నిర్ణయించి ఈ క్రింది వివరములతో టెండరు-కం-బహిరంగ వేలము కొరకు ది.27-10-2020న వార్తా దినపత్రిక నందు ప్రకటన యివ్వడమైనది.

| వ. సెం. | ప్రాంగణము పేరు | విస్తీర్ణము చ.అడుగులలో | ఆఫీసు వారు నిర్ణయించిన అప్ సెట్ వాల్యూ ఒక సంవత్సరమునకు రూ. | ధరావత్తు (EMD) రూ. | షెడ్యూల్ ఖరీదు ఒక్కింటికి + GST @ 18% రూ. | లీజు కాలపరిమితి |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | వాంబే కాలనీ కళ్యాణ మండపము, Flat No.D 527, (Slum Area, 56th Division) | GF + FF = 11,182.50 | 18,63,825 | 4,65,956 | 2,000/- + 360/- = 2,360/- | 3 సం.లు |

టెండరు-కం-బహిరంగ వేలము నందు ఎవరూ పాల్గొనియుండనందున మరలా టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించుటకు మరియు ఆఫీసు వారు నిర్ణయించిన అప్ సెట్ వాల్యూ రూ.18,63,825/-లుగా ఖరారు చేయుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-137179/2018 – E.No.633693)

9/9- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న జిమ్ లు, స్టేడియం లు మరియు స్విమ్మింగ్ పూల్స్ నందు 9 మంది జిమ్ కోచ్ లు, ముగ్గురు (3) స్విమ్మింగ్ కోచ్ లు, ఒక యోగా కోచ్ మరియు ఒక హాకీ కోచ్ మొత్తము కలిపి 14 మంది కోచ్ లు కాంట్రాక్టు పద్ధతిపై 2006 సంవత్సరం నుండి పని చేయుచున్నారు. వారి యొక్క సేవలను విడతల వారీగా పొడిగించుట జరుగుచున్నది. ప్రస్తుతము వారి కాల పరిమితి మార్చి-2021 నాటికి ముగియనున్నది.

నగరపాలక సంస్థ ఆధీనం లోని శిక్షణా శిబిరములను నడుపుటకు వీరి యొక్క అవసరము ఉన్నది. కావున వీరి యొక్క కాల పరిమితి మరియొక సంవత్సరము అనగా ఏప్రిల్-2021 నుండి మార్చి-2022 వరకు పొడిగించవలసినదిగాను, అందులకు అగు వ్యయము కోచ్ ఒక్కరికి నెలకు రూ.12,000/- చొప్పున 14 మంది కోచ్ లకు సంవత్సరమునకు అగు వ్యయము (12,000 x 14 మందికి x 12 నెలలు) రూ.20,16,000/- మంజూరు కోరుచున్న ఆఫీసు వారి సూచనను కౌన్సిల్ వారి ముందుంచటమైనది.

(Rc.Sports/131379/2015)

10/10- జి.ఓ.ఎం.ఎస్.నెం. 53 యొక్క సూచనలు ఆధారము చేసుకొని ఈ క్రింది తెలిపిన విధముగా విద్యావాలంటీర్లు యొక్క అవసరతలను వివిధ హెచ్.ఎం.లు, వారి పాఠశాల అవసరానికి తగిన విధముగా ఎంతమంది కావాలో రిపోర్టు ద్వారా తెలిపినారు.

1) ప్రాధమిక & ప్రాధమికోన్నత పాఠశాలలకు :

| | | |
|---|---|---|
| 92 నెంబర్లు X 8,000/- నెలకు X 2 నెలలకు | = | రూ. 14,72,000/-లు |
| 2) ఉన్నత పాఠశాలలకు: | | |
| 105 నెంబర్లు X 9,000/- నెలకు X 2 నెలలకు | = | రూ. 18,90,000/-లు |
| మొత్తం ఖర్చు: | = | రూ.33,62,000/- లు |

కావున పై తెలుపబడిన ప్రతిపాదనలు మరియు షుమారుగా వేసిన విలువలు కౌన్సిల్ వారి ఆమోదము కొరకై కౌన్సిల్ ముందు ఉంచిన ఆఫీస్ సూచనను చదవడమైనది.

(Rc.K1-127474/2018)

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

11/11- మునిసిపల్ కార్పోరేషన్ చట్టం 1955 లోని ఆస్థిపన్ను విధింపు విధానానికి సంబంధించిన సెక్షన్ లను సవరిస్తూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 23 నవంబరు 2020 తేదీన ఆర్డినెన్సు నంబరు 16/2020 ను జారీ చేసింది. తదుపరి అసెంబ్లీ సమావేశాలలో సదరు ఆర్డినెన్సును ఆమోదించియున్నారు. ఈ చట్ట సవరణలకు అనుగుణంగా రూల్స్ ను ప్రకటిస్తూ G.O.No.198, dt.24-11-2020 ద్వారా జారీచేసి యున్నారు. 2021 ఏప్రిల్ నుండి ఈ చట్ట సవరణలు అమలులోకి రాబోతున్నాయి. ఇప్పటివరకు ఆస్థిపన్ను అద్దె విలువలలో భాగంగా లెక్కించేవారు. ఈ నూతన చట్ట సవరణ ప్రకారం ఆస్థిపన్నును ఆస్థి విలువలో భాగంగా లెక్కిస్తారు. ఈ చట్ట సవరణల వలన ఆస్థిపన్ను రెట్టింపు నుండి 10 రెట్లు ఆ పైన కూడా పెరిగే అవకాశం ఉంది. ఈ చట్ట సవరణల ప్రకారం ఆస్థిపన్నును రిజిస్ట్రార్ ఆఫీసు విలువలతో అనుసంధానం చేయటం వలన రిజిస్ట్రార్ ఆఫీసులో ఆస్థి విలువలు పెరిగిన ప్రతిసారి ఆస్థిపన్ను కూడా పెరుగుతుంది. అంటే 5 సంవత్సరాలకొకసారి రివిజన్ చేయవలసిన ఆస్థిపన్ను దాదాపు ప్రతి ఏటా పెరుగుతుంది. ఈ ఆస్థిపన్ను ఆధారంగా నీటి చార్జీలు, డ్రైనేజి ఛార్జీలు పెరుగుతాయి. ఇది నగరంలో గృహ యజమానులకు, అద్దెదారులకు, అందరికీ భారంగా మారుతుంది. అందువలన మునిసిపల్ కార్పోరేషన్స్ చట్టం 1955కు చేసిన సదరు చట్ట సవరణలను రద్దు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ కౌన్సిల్ ముందు తీర్మానం ప్రతిపాదించటమైనది.

12/12- భారత దేశమునకు స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు “ఆజాద్ కా అమృత్ మహోత్సవం” పేరుతో వేడుకలు నిర్వహిస్తున్నవి. ఈ మహోత్సవాలు నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్ణయించబడిన నగరాలలో విజయవాడ నగరం ఉన్నది.

భారత దేశమునకు స్వాతంత్ర్యం సాధన పోరాటానికి నాయకత్వం వహించి నడిపించినందున మన జాతిపిత మహాత్మా గాంధి గారి నిలువెత్తు కాంస్య విగ్రహం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం పడమర వైపు గతంలో ఏర్పాటు చేయడం మరియు రాజీవ్ గాంధీ పార్కు ఎదుట కృష్ణానది ప్రక్కన స్వాతంత్ర్య సమర యోధుల స్మారక చిహ్నా భవనం నిర్మించిన చరిత్రకారుల విజయగాధల మ్యూజియంగా కొనసాగించిన చరిత్ర విజయవాడ నగరపాలక సంస్థకు ఉన్నది.

కృష్ణా పుష్కరాల నిర్వహణ మరియు కనకదుర్గా ఫ్లై-ఓవరు బ్రిడ్జి నిర్మాణం సందర్భంగా పై తెల్పిన మహాత్మా గాంధి గారి విగ్రహం, స్వాతంత్ర్య సమర యోధుల స్మారక చిహ్నం భవనమును రెండు కూడా తొలగించడం విచారంగా భావిస్తున్నాము.

విజయవాడ రైల్వే స్టేషన్, ప్రధాన బస్ స్టాండ్, కనకదుర్గా దేవి ఆలయం, ప్రకాశం బ్యారేజీలకు అతి చేరువలో మధ్యలో ఉన్న నగరపాలక సంస్థకు ప్రధాన కార్యాలయమునకు పడమర దిశగా గతంలో గాంధీజీ గారి విగ్రహమును తొలగించబడిన స్థలమునకు ఉత్తరం దిక్కుగా అప్పటి పాత పోలీస్ ల నివాస క్వార్టర్స్ యొక్క తొలగించబడిన స్థలం నేడు మైదాన ప్రాంతంగా నిర్జీవంగా విశాలంగా ఉన్నది. ఈ స్థలంలో మన జాతిపిత మహాత్మా గాంధీజీ గారి

నిలువెత్తు కాంస్య విగ్రహం ఏర్పాటు చేసి చుట్టూ ప్రదేశమును విదేశీ పర్యాటకులను ఆకర్షించే విధంగా ఉద్యానవనం ఏర్పాటు చేయాలని విజయవాడ నగరంలో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలు స్మరించుకొను "ఆజాద్ కా అమృత్ మహోత్సవం" వేడుకలు విజయవాడ నగర ప్రజలందరికీ భాగస్వామ్యం కల్పిస్తూ ఘనంగా నిర్వహించుటకు కూడా కౌన్సిల్ తీర్మానం చేయాలని కోరుతూ ప్రతిపాదించడమయినది.

13/13- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమం ద్వారా మునిసిపల్ స్కూల్స్ నందు ప్రహరీ గోడల నిర్మాణం, పెయింటింగ్, మౌళిక సదుపాయాలైన మరుగుదొడ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలు పూర్తి చేసినది. ఇటీవల జారీ చేయబడిన ఉత్తర్వులు ననుసరించి ఆయా స్కూల్స్ నందు విద్యాభ్యాసం చేయుచున్న విద్యార్ధుల సంఖ్యను బట్టి మరుగుదొడ్లు శుభ్రపరచుటకు తగిన సిబ్బందిని నియమించుటకు ఆదేశాలు జారీ చేసినది.

కావున, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా నగరపాలక సంస్థ స్కూల్స్ నందున్న విద్యార్ధుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు శుభ్రపరచుటకు అవసరమైన సిబ్బందిని వెంటనే నియమించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమయినది.

14/14- కోవిడ్-19 వైరస్ కారణంగా రాష్ట్ర ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురి అయిన సమయములో విధించిన లాక్ డౌన్ కారణంగా ఈ విద్యా సంవత్సరం మునిసిపల్ స్కూల్స్ 7 నెలలు ప్రారంభించలేదు. ఇటీవల ఫిబ్రవరి నెల నుండి విద్యా బోధన ప్రారంభించి ప్రస్తుతం వచ్చిన వేసవి కాలం కొనసాగిస్తూ శెలవులు యివ్వకుండా విద్యాభ్యాసం కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

కావున నగరపాలక సంస్థ స్కూల్స్ నందు వేసవి కాలం అవసర రీత్యా అన్ని స్కూల్స్ నందు మంచినీటి సదుపాయం కల్పించుటకు తగు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

15/15- విజయవాడ నగరంలో ప్రస్తుత వేసవి కాలం ప్రారంభం లోనే అనేక డివిజన్ లలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నది. వేసవికాలం ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా సమస్య ఉన్న అన్ని డివిజన్ లలో అవసరమైన ప్రాంతాలలో బోరింగ్ పంపులు ఏర్పాటు చేయాలని, శివారు ప్రాంత డివిజన్ లకు వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చర్యలు చేపట్టాలని మరియు కొండ ప్రాంతం ఉన్న డివిజన్ల వద్ద వాటర్ పంపింగ్ బూష్టర్ల వద్ద ఉన్న జనరేటర్లకు రిపేర్లు చేయించటం, అవసరమైన అదనపు జనరేటర్లు కొన్ని సిద్ధపరచుకొనుటకు వెంటనే తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

16/16- విజయవాడ నగరం పలు డివిజన్ల రోడ్లు చిన్నపాటి వర్షాలకే జలమయం అవుచూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. సైడు డ్రైన్లలో సిల్టు పూర్తిగా నిండి వర్షం నీరు రోడ్లపై ప్రవహిస్తున్నది. నగరంలోని ప్రతి డివిజన్ పెద్ద పెద్ద అవుట్ ఫాల్ డ్రైన్ల యందు మరియు ప్రధాన రోడ్ల వెంబడి ఉన్న చిన్న చిన్న సైడ్ డ్రైన్లలో నిల్వ ఉన్న సిల్టు మొత్తమును ప్రత్యేక

కార్యక్రమంగా ప్రస్తుత వేసవికాలం లోనే ముందస్తుగా తొలగించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

17/17- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన స్కూల్స్ నందు వివిధ కేటగిరీలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నింటినీ వెంటనే భర్తీ చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

18/18- విజయవాడ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న డివిజన్ల యందు వివిధ చేతి వృత్తులపై ఆధారపడి జీవిచే ముఠా, ఆటో తదితర నిరుపేద-మధ్య తరగతి ప్రజలు అల్పాదాయాలతో జీవిస్తున్నారు. పశ్చిమ నియోజకవర్గంలో సుమారు 12 నుండి 15 డివిజన్ల పేద ప్రజలు షేక్ రాజా సాహెబ్ నగరపాలక సంస్థ హాస్పటల్ నందు వైద్య సేవలు పొందుటకు ఆధారపడి జీవిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఈ హాస్పటల్ ను మినీ జనరల్ హాస్పటల్ గా మార్పు చేయుచూ నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేయబడినప్పటికీ అభివృద్ధి చర్యలు చేపట్టబడలేదు. దీనివలన పేద ప్రజలు కార్పోరేట్ హాస్పటల్ నందు వైద్య సేవలకై అధిక ఖర్చులు చేయవలసి వస్తుంది.

కావున రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విధంగా షేక్ రాజా సాహెబ్ నగరపాలక సంస్థ హాస్పటల్ ని మినీ జనరల్ హాస్పటల్ గా అభివృద్ధి పరచుటకు పేద ప్రజలకి అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు పొందునట్లు హాస్పటల్ నందు 100 పడకల హాస్పటల్ గా 24 గంటలు వైద్య సౌకర్యాలు కల్పిస్తూ వైద్య సిబ్బందిని నియమించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

19/19- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు మరియు రిటైరయిన పెన్షనుదారులకు 2018 నుండి అమలుపరచాల్సిన 11వ వేతన సవరణ కమీషను వెంటనే అమలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది. 11వ వేతన సవరణ కమీషను కొరకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నియమింపబడిన పే రివిజన్ కమిటీ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లతో పలు దఫాలుగా చర్చించి అభిప్రాయ సేకరణ చేసి తుది రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వ ఆమోదమునకు పంపినది. కానీ రాష్ట్ర ప్రభుత్వం 11వ వేతన సవరణను అమలు జరపలేదు. ఇప్పటికి షుమారు 3 సంవత్సరాల కాలం క్రితం నుండి అమలు జరపాల్సిన వేతన సవరణ, అమలు జరగక ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లు ఆవేదన వ్యక్తం చేయుచున్నారు.

కావున రాష్ట్ర ప్రభుత్వం 11వ వేతన సవరణ కమిటీ చేసిన రిపోర్టును ఆమోదించి వెంటనే అమలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వమును కోరుతూ ప్రతిపాదించడమైనది.

20/20- విజయవాడ నగరపాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షణ పథకంలో పలు అవార్డులు పొందుటలోను మరియు కోవిడ్-19 విజృంభించి ప్రజలు భయాందోళనలకు గురి అయిన సందర్భాలలో కూడా తమ ప్రాణాలను పణంగా పెట్టి నగరపాలక సంస్థలో హెల్త్ విభాగం, పార్కు, వాటర్, డ్రైనేజీ, వెహికల్ డిపో విభాగాలలో డ్వాక్రా, CMEY, కాంట్రాక్టు కార్మికులు పని చేయడం జరిగింది. వారి శ్రమ వెల కట్టలేనిది. రాష్ట్ర ప్రభుత్వంచే జారీ చేయబడిన ఉత్తర్వుల ననుసరించి వారి

వేతనంతో పాటు హెల్త్ అలవెన్సును మంజూరు చేస్తూ విడివిడిగా పేర్కొనడం కార్మికులను తీవ్ర నిరాశకు గురి చేస్తున్నది. హెల్త్ విభాగంలో పని చేస్తున్న కార్మికులకు వేతనం ప్రతినెలా చెల్లించినప్పటికీ గత 6 నెలల నుండి హెల్త్ అలవెన్సులు చెల్లించకపోవడం వలన వారు తీవ్ర ఆవేదన చెందుచున్నారు.

పార్కు, వాటర్, డ్రైనేజీ, వెహికల్ డిపో కార్మికులకు ఆ ఉత్తర్వులు అమలు జరపటం లేదు. సుప్రీం కోర్ట్ సమాన పనికి సమాన వేతనం అమలు జరపాలని కోరినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులలో హెల్త్ వర్కర్లు అనే పదం మాత్రమే పేర్కొనడం వలన హెల్త్ విభాగం కాని ఇతర కార్మికులు ఆ వేతనాల అమలుకు నోచుకోవడం లేదు.

రాష్ట్ర ప్రభుత్వంచే జారీ చేయబడిన ఉత్తర్వులకు తగిన సవరణ ఉత్తర్వులు జారీ చేయుటకు హెల్త్ కాని ఇతర విభాగాల కార్మికులకు కూడా వేతనం మరియు హెల్త్ అలవెన్సులు వర్తింపు జరుగునట్లు తగిన ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

21/21- విజయవాడ నగరంలో షుమారు 16 కొండ ప్రాంత డివిజన్ లలో 2 లక్షల పైబడి పేద, మధ్య తరగతి, వివిధ చేతి వృత్తులపై ఆధారపడి జీవనం సాగించే ప్రజలు నివసిస్తున్నారు.

వర్షాకాలంలో పడే వర్షాలకి కొండ ప్రాంతంలో వర్షం నీరు క్రిందకు వచ్చునపుడు కొండమట్టి తొలగి కొండరాళ్ళు నివాస గృహాలపై పడుచూ తరచూ ప్రమాదాలకు గురి అవుచున్నారు. ప్రాణాపాయం జరిగిన సందర్భాలు కూడా అనేకం వున్నవి.

కావున రాబోవు వర్షాకాలమును దృష్టిలో ఉంచి కొండ ప్రాంత డివిజన్ లలో సమగ్రమైన సర్వే ప్రస్తుత వేసవికాలం లోనే నిర్వహించి ప్రమాదాలు జరుగుటకు అవకాశాలున్న ప్రదేశాలను గుర్తించి రిటైనింగ్ వాల్సు నిర్మాణం వెంటనే చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

22/22- రాష్ట్ర ప్రభుత్వం "నవరత్నాలు" పేరుతో పేద ప్రజలకి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుపుచూ జీవన భృతి కల్పించడం జరుగుచున్నది. నవరత్నాలు అమలులో భాగంగా గత ఫిబ్రవరి-2020 సవత్సరం వరకు దీర్ఘకాలం నుండి పెన్షను పొందుచున్న అనేకమంది అర్హత కల్గి వారి పింఛన్లు రకరకాల కారణాల పేరుతో నిలుపదల చేయడం వలన వారి జీవన భృతి జరగక పలు ఇబ్బందులు పడుచున్నారు. అటువంటి నిలుపుదల చేయబడిన పింఛన్లు వెంటనే ప్రత్యేక సర్వే నిర్వహించి అర్హులైన వారందరికీ పింఛన్లు పునఃరుద్దరణ చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

23/23- విజయవాడ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న 16 డివిజన్ లలో నివసిస్తున్న యువతీ యువకుల క్రీడా నైపుణ్యం పెంపొందించుటకు విద్యాధరపురం లేబరు కాలనీ స్థలములో స్టేడియం నిర్మాణమునకు దశాబ్ద కాలం నుండి శంఖు స్థాపన శిలాఫలకాల ఏర్పాటు మాత్రమే జరిగినది కాని నిర్మాణ పనుల వేగం అడుగు ముందుకు సాగలేదు. దీనివలన క్రీడాభివృద్ధికి యువతీ యువకులు నోచుకోక నిరాశకు గురి అవుచున్నారు.

కావున రాష్ట్ర ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని లేబరు కాలనీలో స్టేడియం నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కౌన్సిల్ ద్వారా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక, 16వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

24/24- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో రిజిస్ట్రేషన్ కలిగి ప్లానులు తీసుకుని నిర్మాణం చేసినటువంటి గృహములకు కొన్ని చోట్ల Super structure tax విధించి ఉన్నవి. గృహ యజమానులు వారి యొక్క గృహమును అమ్మిన సందర్భములో కొనుగోలు చేసిన వ్యక్తుల పేర ఆస్థిపన్ను మారనందున గృహముల వారు ఇబ్బందులు పడుచున్నందున వాటిని గుర్తించి సమస్యను పరిష్కరించుటకు విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ ద్వారా ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డెవలప్మెంట్ వారికి తగు సూచనలు చేయవలసినదిగా ప్రతిపాదించటమైనది.

25/25- ఆంధ్రప్రదేశ్ పట్టాణాభివృద్ధి సంస్థ జారీ చేసిన G.O.Ms.No.119, dt.28-03-2017 నిబంధనలు నూతనముగా గృహము కొరకు ప్లాన్లు తీసుకునే వారికి రోడ్డు వెడల్పు 30 అడుగులు తక్కువ ఉన్న వారికి రోడ్డు నిమిత్తము గృహ యజమాని స్థలాన్ని VMC వారికి బదలాయించే నిబంధన ఇబ్బందికరంగా ఉన్నందున సదరు నిబంధనను తొలగించవలసినదిగా విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ ద్వారా ప్రతిపాదన ఆమోదింప చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి పంపపించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

26/26- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 16వ డివిజన్ మరియు 19వ డివిజన్ ను కలుపుతూ బందరు కాలువపై Y.V.రావు హాస్పటల్ తిన్నగా వంతెన నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రతిపాదించటమైనది.

27/27- కృష్ణలంక కృష్ణానది పరివాహక ప్రాంతాన్ని 1920-1923 మధ్య కాలంలో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం వారు సర్వే నెం.43 గా నిర్ణయించినారు. కాలక్రమేణా సర్వే నెం.43 లో ప్రజలు పక్కా భవనములు నిర్మించుకొనుటకు విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ వారు రోడ్లు, సైడ్ డ్రైన్లు, మంచినీటి సౌకర్యము, మురుగునీటి పారుదల సౌకర్యము కల్పించినారు. గృహవాసులు ఆస్థిపన్నులు చెల్లించుచున్నారు. సదరు సర్వే నెం.43 లోని గృహములు కృష్ణానది వరద ముంపుకు గురి కాకుండా రక్షణ గోడను నిర్మించినందున రక్షణ గోడకు ఉత్తరం వైపున ప్రైవేటు భూములకు ఆనుకొని పక్కా గృహములు నిర్మించుకొనియున్న గృహముల వారందరికీ శాశ్వత పట్టాలు మంజూరు చేసి మాస్టర్ ప్లాన్ నందు సదరు ప్రాంతాన్ని రెసిడెన్షియల్ ప్రాంతంగా మార్పు చేసి ఇంటి ప్లానులు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

28/28- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా 460 కోట్ల నిధులతో విజయవాడ నగరం లోని అన్ని డివిజన్ లలో స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ నిర్మాణ పనులు ప్రారంభించి కొంతవరకు నిర్మాణ పనులు పూర్తి చేయబడినవి. మిగిలిన పనులు నత్త నడకన కొనసాగుచున్నవి. నిర్మాణ పనులు పూర్తి చేయబడిన డ్రైన్స్ అనేక లోపాలు ఉండుట వలన మురుగు నీరు ముందుకు ప్రవహించక నిల్వ ఉంది దోమల ఉత్పత్తి కేంద్రాలుగా విరాజిల్లుచున్నవి. నిర్మాణ పనులు నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం ప్రతి డివిజన్ లో పూర్తి చేయుటకు పథకం కాలపరిమితి ముగింపు దశకు చేరినప్పటికి పనులు చేయుటలో తీవ్ర జాప్యం చేయుచున్నారు.

కావున ఇప్పటివరకు పూర్తి చేయబడిన నిర్మాణ పనులు నాణ్యతపై సమగ్ర సర్వే నిర్వహించి మురుగునీరు ప్రవహించునట్లు నిర్మాణ లోపాలు సరిచేయుట మరియు అసంపూర్తిగా మిగిలిన పనులు కూడా త్వరగా పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించటమైనది.

29/29- నేటి సమాజంలో వివాహ ఖర్చులు పెరిగి నూతన దంపతులు ఆర్ధిక సమస్యలు ఎదుర్కొనుచున్న అంశాన్ని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం "పెండ్లి కానుక" అనే సంక్షేమ పథకమును ప్రారంభించి ఆర్ధికంగా సహాయపడాలని నిర్ణయించి అమలు జరుపబడుచున్నది.

2019 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అప్పుడు నిర్వహించిన పాదయాత్ర నందు యిచ్చి హామీ గాని ఎన్నికల సందర్భముగా విడుదల చేయబడిన ఎన్నికల మ్యానిఫెస్టో నందు "YSR పెండ్లి కానుక సంక్షేమ పథకాన్ని" అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. కానీ రాష్ట్రంలో అధికార ప్రభుత్వంగా ఏర్పడిన తరువాత ఈ పథకమును నిలుపుదల చేయడం జరిగినది. దీనివలన నూతనంగా వివాహం జరిగిన వారు నగరపాలక సంస్థ నందు అర్జీలు పెట్టుకుని నిత్యం ఆఫీసు చుట్టూ తిరుగుచూ పలు ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

కావున YSR పెండ్లి కానుక పథకాలను పునరుద్ధరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించటమైనది.

30/30- విజయవాడ నగరాన్ని క్లీన్ నగరంగా రూపొందించడం, కోవిడ్-19 నగరంలో విస్తరించిన సందర్భములో నగరపాలక సంస్థ హెల్త్ విభాగములో పని చేయుచున్న డ్వాక్వా CMEY కాంట్రాక్టు కార్మికులు తమ ప్రాణాలను పణంగా చేసి నగర ప్రజలు వైరస్ కు గురి కాకుండా కొంతవరకు రక్షించడంలో వారి శ్రమ ఇండి ఉన్నాడని గమనించాలి.

రాష్ట్ర ప్రభుత్వం వారి వేతనాలు సవరిస్తూ ఇచ్చిన ఉత్తర్వులు నందు వేతనాలు + హెల్త్ అలవెన్సు అని రెండు విడివిగా చూపడం జరిగింది తప్ప విడివిడిగా చెల్లించాలి అని ఉత్తర్వులలో లేనప్పటికీ, ప్రతి నెలా వేతనంతో పాటు అలవెన్సు కలిపి ఒకే మొత్తముగా చెల్లించడం జరగడం లేదు. గత 6 నెలల నుండి వేతనం మాత్రమే చెల్లిస్తూ హెల్త్ అలవెన్సు చెల్లించకపోవడం వలన వారు ఆర్ధికంగా ఇబ్బందులు ఎదుర్కొనుచూ తీవ్ర మనోవ్యధకు గురి

అవుచున్నారు. ఒకేసారి ఏక మొత్తముగా చెల్లించబడిన యెడల ఆర్థిక సమస్యల నుండి వారు రక్షింపబడతారు.

కావున, నగరపాలక సంస్థ హెల్త్ విభాగంలో పని చేయుచున్న డ్వాక్రా, CMEY, కాంట్రాక్టు కార్మికులందరికీ ఇవ్వవలసిన హెల్త్ అలవెన్సు 6 నెలల బకాయి వేతనం వెంటనే చెల్లించుటకు తగు చర్యలు చేపట్టాలని మరియు నేటి నుండి ప్రతి నెలా వేతనం + హెల్త్ అలవెన్సు రెండు ఏక మొత్తముగా చెల్లించు విధముగా తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించటమైనది.

31/31- గ్రామీణ ప్రాంత ప్రజలు జీవనోపాధి నిమిత్తం పట్టాన ప్రాంతానికి వలసలు పెరిగి పట్టణీకరణ విస్తరించుచున్నది. అలా వలస వచ్చిన వారు వీధి వ్యాపార విక్రయదారులుగా (స్ట్రీట్ వెండర్లు) చిన్న చిన్న వ్యాపారాలుగా వ్యాపార కూడలి జన సంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో తోపుడు బండ్లపై వివిధ రకాలుగా వ్యాపారం నిర్వహిస్తూ జీవనోపాధి పొందుచున్నారు. పలు ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుచున్నవని పోలీస్ యంత్రాంగం నిర్వహించేదాడులు, దౌర్జన్యాలు, హింసాత్మక సంఘటనలు ఎక్కువగా జరిగి కేసుల సంఖ్య పెరుగుచున్న సందర్భాన్ని గమనించి అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీమ్ కోర్టు గతంలోనే స్ట్రీట్ వెండర్స్ కి రక్షణ కల్పించాలని, నగరం లోని వ్యాపార కూడలి ప్రాంతాలలో వారి వ్యాపారాభివృద్ధికి తోడ్పాటు నివ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగు ఆదేశాలు జారీ చేయబడినది.

విజయవాడ నగరంలో ప్రతి డివిజన్ లో స్ట్రీట్ వెండార్సుగా వ్యాపారం నిర్వహించే వారిని సమగ్ర సర్వే నిర్వహించి అర్హులైన వారిని గుర్తించి వారికి గుర్తింపు కార్డులు మంజూరు చేయుటకు మరియు నగరంలోని వివిధ బ్యాంకుల నుండి వడ్డీ లేని ఋణ సహాయం మంజూరు చేయుట ద్వారా వారి వ్యాపారాభివృద్ధికి తోడ్పాటునిచ్చుటకు నగరపాలక సంస్థ తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించటమైనది.

32/32- నిరుపేద కుటుంబాన్ని పోషించే యజమాని మరణిస్తే ఆ కుటుంబానికి జీవన భరోసాగా ఆర్థిక సహాయం చేయుటకు "YSR భీమా పథకం" అమలు జరుపబడుచున్నది. ఇది 18 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు వారికి మాత్రమే వర్తించబడుతుంది. గత రాష్ట్ర ప్రభుత్వ కాలంలో 60 సంవత్సరాలు గరిష్టంగా ఉన్నదానిని ప్రస్తుత ప్రభుత్వం 50 సంవత్సరాలకు కుదింపు చేయడం జరిగింది.

50 సంవత్సరాల కంటే వయస్సు ఎక్కువ నిండిన వారు వృద్ధాప్యం వలన శ్రమించే శక్తి లేక కుటుంబాన్ని పోషించడానికి కష్టపడుచూ, జీవనాధారం లేని పరిస్థితి ఉన్న సమయంలో కుటుంబ యజమాని మరణిస్తే, ఆ కుటుంబానికి జీవన భరోసా ఇస్తూ "YSR భీమా పథకం" వర్తింపచేయకపోవటం వలన ఆయా కుటుంబాల వారు తీవ్ర మానసిక క్షోభను అనుభవిస్తున్నారు.

కావున "YSR భీమా పథకం" ద్వారా ప్రమాద మరణాలకు "YSR భీమా పథకం" అమలునకు ఉన్న వయస్సు పరిమితి అనే నిబంధనలు అందరికీ వర్తింపజేయుటకు కావలసిన తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరతూ ప్రతిపాదించటమైనది.

**శ్రీ జాస్తి సాంబశివ రావు, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

33/33- 1999-2004 వ సం.ము వరకు శ్రీ గద్దె రామమోహన్ రావు గారు పార్లమెంట్ సభ్యులుగా ఉన్నటువంటి తరుణంలో వారి యొక్క MP నిధుల నుండి శ్రీనివాసనగర్ బ్యాంకు కాలనీ, భారతినగర్, CTO కాలనీ, లయోలా గార్డెన్స్, జయప్రకాష్ నగర్ ల యందు ఆ కాలనీల వారి యొక్క అవసరార్థము రీడింగ్ రూమ్ లు నిర్మించుట జరిగినది. ఆ రీడింగ్ రూమ్ ల యందు ప్రస్తుతము సచివాలయములు ఏర్పాటు చేసినారు. సచివాలయములు ఏర్పాటు చేసినటువంటి సమయములో కాలనీ వాసులకు పై అంతస్థు నిర్మించి రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయగలమని నగరపాలక సంస్థ అధికారులు చెప్పి యున్నారు. కానీ ఇప్పటివరకు కార్యరూపము దాల్చలేదు. వెంటనే కాలనీ ప్రజల యొక్క సౌకర్యార్థము రీడింగ్ రూమ్ లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

34/34- 4వ డివిజన్ వరలక్ష్మి నగర్ యందు కమ్యూనిటీ హాల్ నిర్మాణము అర్ధాంతరముగా నిలుపుదల చేయటం జరిగినది. నిర్మాణము ఆపి షుమారు 20 నెలలు కావచ్చుచున్నది. నిర్మాణము పూర్తి చేయకపోవటం వలన స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. సదరు నిర్మాణము SC ST సబ్ ప్లాన్ లో మొదలు పెట్టినారు. ప్రభుత్వం SC ST సబ్ ప్లాన్ నిధులు నిలిపివేయటం వలన రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్మాణము ఆపి వేసినట్లుగా స్థానిక ప్రజలు భావించుచున్నారు. సదరు నిర్మాణము మిగిలిన భాగాన్ని నగరపాలక సంస్థ నిధుల ద్వారా చేపట్టి పూర్తి చేయవలసినదిగా కోరుచున్నాను.

35/35- 4వ డివిజన్ నందు శ్రీనివాస్ నగర్, భారతీ నగర్, కనకదుర్గ ఆఫీసర్స్ కాలనీ, అంబేద్కర్ నగర్, శ్రీనగర్ కాలనీల యందు అనేకమైనటువంటి తారు సిమెంట్ రోడ్లు దెబ్బ తిన్నవి. వాటిని వెంటనే ప్యాచ్ వర్కులు చేయించవలసినదిగా కోరుచున్నాను.

36/36- 4వ డివిజన్ నందు గల NTR కాలనీ క్రాస్ రోడ్స్ ని సిమెంట్ రోడ్లుగా నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

37/37- గురునానక్ కాలనీ యందు cross roads ని సిమెంట్ రోడ్లుగా నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

38/38- శ్రీనివాస నగర్ కాలనీ యందు వేములపల్లి పరమేశ్వర రావు గారి రోడ్డు, క్యాంటీన్ రోడ్డు, దీప్తి భావవన్ రోడ్లు పల్లపు ప్రాంతాలుగా ఉండటం వలన ఏ మాత్రం చిన్న వర్షం వచ్చినా మోకాలి లోతున నీటి యందు మునుగుచున్నవి. సదరు రోడ్లను సిమెంట్ రోడ్లుగా నిర్మించి డ్రైన్లు కూడా నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

39/39- PIIC కాలనీ నందు ఏ మాత్రం వర్షం వచ్చినా MIG ఇళ్ళ ప్రాంతము నందు EWS ప్రాంతముల యందు వర్షపు నీరు చాలా రోజుల పాటు నిలువ ఉండటం జరుగుతుంది. ఆ వర్షపు నీరు పోవుటకు అవసరమైన డ్రైన్స్ నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

40/40- 23వ డివిజన్ లోని సూర్యారావుపేట "డోర్నకల్ రోడ్ నుండి వేముల శ్యామలాదేవి" వీధి వరకు గోవిందురాజుల నాయుడు వీధి అందురు. ఈ రోడ్డు పూర్తిగా పాడయినది. హాస్పటల్స్ చాలా ఉన్నాయి. కావున ఈ రోడ్డులో ప్రజలు చాలా ఇబ్బందులు పడుచున్నారు. కావున, కొత్త CC రోడ్డు వేయవలసినదిగా కోరుచున్నాను. పాదచారులు, వాహనదారులు, స్థానిక ప్రజలు, అంబులెన్సు వాళ్ళు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున, గోవిందరాజులు నాయుడు వీధికి కొత్త CC రోడ్డు వేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ అడపా శేషగిరి, 20వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

41/41- 20వ డివిజన్ లో గత అనేక సంవత్సరాల నుండి అంగన్వాడి సెంటర్స్ ప్రయివేటు భవనంలో (Rent purpose) ఉంటున్నాయి. ఇప్పుడు "జగన్" గారి ప్రభుత్వంలో రెండు సెంటర్స్ ఏర్పాటుకు "నాడు-నేడు" లో అంగన్వాడి క్రింద APSRM H School లో "Collector" గారు స్థలం ఏర్పాటు చేసినారు. గవర్నమెంట్ నుండి Amount Sanction (Grant) వచ్చియున్నది. కావున భవన నిర్మాణమునకు Council ఆమోదం కొరకు ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

42/42- గాయత్రీనగర్, కంచుకోట వారి వీధి మరియు బాబు టెక్స్టైల్స్ రోడ్లు కొత్తగా వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

43/43- పాత 5వ నెంబరు రూటు సున్నపు బట్టీలు నుండి మెట్రో పాలిటన్ హోటల్ వరకు రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

44/44- శ్యామ్ నగర్ మనార్ ఫుడ్ ప్లాజా రోడ్డు మరియు A+ కన్వెన్షన్ బ్యాక్ సైడ్ రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

45/45- ఇబ్రాయిల్ పేట చర్చి రోడ్ కి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వేసి షుమారు 4 సం.లు అయినది. దానికి వెంటనే ఇంటి కనెక్షన్స్ ఇచ్చి రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

46/46- అశోక్ నగర్ 4వ లైను ITI బస్ స్టాప్ డోర్ నెం.59-5-12 మహా టవర్స్ రోడ్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

47/47- ఇబ్రాయిల్ పేట Big C రోడ్డులో 18 కుటుంబాలు నివసిస్తున్నారు. వారికి UGD, Water, Current facilities ఏర్పరచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

48/48- అమ్మ కళ్యాణమండపం బ్యాక్ సైడ్ రోడ్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

49/49- రఘురామ్ టవర్స్ స్ట్రీట్ సత్య టవర్స్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

50/50- Petingle peta lo నలంద గేటు ప్రక్కన public bore repair చేయవలసినదిగా కోరుచున్నాను.

51/51- డివిజన్ లో చాలా వరకు స్ట్రీట్ లైట్లు పని చేయుట లేదు. వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

52/52- మోడరన్ ఫుడ్స్ ప్రక్కన కలగర నాగబాబు వీధికి రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

53/53- శానిటరీ వర్కర్స్ ని షుమారు డివిజన్ లో 10 మందిని పెంచవలసినదిగా కోరుచున్నాను.

54/54- 8వ వార్డు లోని 44వ సచివాలయము 10వ డివిజన్ లో ఉన్నది. ఆ సచివాలయము మా డివిజన్ లోని శ్యామ్ నగర్ లో ఉన్న జిమ్ బిల్డింగ్ లోకి మార్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

55/55- హై స్కూల్స్ కు క్లర్క్స్ ఉన్నా డెప్యుటేషన్ పై ఆఫీసు నందు వర్క్ చేస్తున్నారు. కాబట్టి కంప్యూటర్ టీచర్స్ ని నియమించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

56/56- స్కూల్స్ నందు అవసరమైన వరకు విద్యా వాలంటీర్లను ఏర్పరచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

57/57- BSRK మునిసిపల్ హై స్కూల్ నందు సగం పూర్తి అయిన సెకండ్ ఫ్లోర్ బిల్డింగ్ ఎక్స్టెండ్ చేసి 3 రూములు కట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

58/58- BSRK స్కూల్ నందు 2 బిల్డింగులు కలుపుతూ ఫుట్ బ్రిడ్జి ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

59/59- SBI కాలనీ-2 లో 4వ క్రాస్ రోడ్డు వద్ద L&T వారి సైడ్ డ్రైన్ నిర్మాణము పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

60/60- డా.శ్యామ్ ప్రసాద్ వీధి Lalitha Jewellery ప్రక్కన రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

61/61- విజయవాడ నగరంలో వీధి కుక్కల సమస్య అధికంగా ఉండి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

62/62- వెల్లంకి రామమోహన రావు వీధికి రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

63/63- ఆచార్యరంగా నగర్ పార్కుకి కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

64/64- SBI కాలనీ-2లో పార్కుకి పిల్లల ఆట పరికరాలు మరియు జిమ్ ఎక్విప్మెంట్స్ ఏర్పాటు చేయవలనదిగా ప్రతిపాదించుచున్నాను.

65/65- రెవెన్యూ కాలనీ పార్కులో అక్కడకు వచ్చు వాకర్స్ కోరిక మేరకు జిమ్ ఎక్విప్మెంట్స్ నెల్సన్ మండేలా పార్కులో ఏర్పాటు చేసిన విధముగా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

66/66- 8వ డివిజన్ లో మినర్వా హోటల్ వెనుక ఆదర్శ్ వీధి, గౌస్ వీధి నివాసితులకు వారి నివాసముల ఎదురుగా వాహనములను నిలుపుతున్నారు. దానివలన అక్కడి ప్రజలు తిరుగుటకు ఇబ్బంది పడుచున్నారు. దీనిపై తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

67/67- భారత్ ఆటో మొబైల్ రోడ్డు సత్యనారాయణ బడ్డీ కొట్టు నందు కుశలవ సర్వీసెస్ ఎదురుగా 2 స్పీడ్ బ్రేకర్స్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

68/68- 9వ డివిజన్ స్క్రూ బ్రిడ్జి దగ్గర నేషనల్ హై వే సర్వీసు రోడ్డు దగ్గరలో ఉన్న రితుర్లా అపార్టుమెంటు డ్రైనేజీని మిషనరీతో బాగు చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

69/69- చిన్న రామాలయము వద్ద రోడ్డు అధ్వాన్నముగా ఉన్నది కనుక కొత్త రోడ్డు వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

70/70- పౌనమల వారి వీధి రోడ్డు అధ్వాన్నముగా ఉన్నది కనుక కొత్త రోడ్డు వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బుల్లా విజయ్ కుమార్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

71/71- 49వ డివిజన్ లో ఉన్న ముక్కా వెంకట రమణ హైమావతి కళ్యాణమండపం నందు 166, 167, 168, 169 సచివాలయాలు చేయటం వలన చిన్నపాటి శుభకార్యాలు చేసుకొనుటకు డివిజన్ ప్రజలు చాలా ఇబ్బందులు పడుచున్నారు. కావున ఇప్పుడు అదే కళ్యాణమండపం పైన మరో రెండు అంతస్తులు నిర్మించాలని ప్రతిపాదించుచున్నాను.

72/72- 49వ డివిజన్ ప్రజలకి PHC ని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రతిపాదించుచున్నాను.

73/73- 49వ డివిజన్ ఫ్రైజర్ పేట రిజర్వాయర్ దగ్గర ఉన్న ఖాళీ గవర్నమెంటు స్థలంలో డివిజన్ లో నిర్వహిస్తున్న అంగన్వాడి స్కూల్స్ ను ఒకే దగ్గరకి చేర్చి నిర్వహించటానికి రూమ్స్ కట్టవలసినదిగా ప్రతిపాదన. అలాగే దాని పైన కూడా మరో నిర్మాణం చేపట్టినట్లైతే కమ్యూనిటీ హాల్ లో చిన్న చిన్న శుభకార్యాలు చేసుకొనుటకు ఉపయోగపడుతుంది. దానివలన VMC కి ఆదాయం కూడా వస్తుంది.

74/74- 49వ డివిజన్ లో ప్రధాన సమస్య UGD. డివిజన్ లో UGD పైపులు వేసి ఉన్నవి. కానీ ఇళ్ళకి కనెక్షన్స్ ఇవ్వలేదు. డివిజన్ లో ఉన్న మొత్తం ఇళ్ళకు కనెక్షన్స్ ఇవ్వగలరని ప్రతిపాదన.

75/75- 49వ డివిజన్ లో ఉన్న మట్టా లాజర్ స్కూల్ ని Upgrade చేయాలని ప్రతిపాదన.

76/76- 49వ డివిజన్ మట్టా లాజర్ స్కూల్ నందు నిర్వహిస్తున్న సచివాలయం ని డివిజన్ లో ఉన్న 166, 167, 168, 169 సచివాలయాలుగా నిర్వహిస్తున్న ముక్కా వెంకటరమణ హైమావతి కళ్యాణమండపం లోకి మార్చవలసినదిగా ప్రతిపాదన.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

77/77- విజయవాడ నగరపాలక సంస్థకు ఆస్థిపన్ను లేదా జనరల్ పన్నులు 50 వేల రూపాయలకు పైబడి బకాయిలున్న వారి నుండి పూర్తిగా వసూలు చేయుటకు అవసరమైన అన్ని ప్రక్రియలు సమర్ధవంతంగా నిర్వహించాలని, దీర్ఘకాలం ఆస్థిపన్ను బకాయి వసూలుపై పెండింగ్ లో ఉన్న కోర్టు కేసులను నగరపాలక సంస్థ ఆదాయమునకు నష్టం వాటిల్లకుండా సామరస్యపూర్వకంగా సమర్ధవంతంగా పరిష్కరించి నగరపాలక సంస్థకు ఆదాయాలు పెంచడానికి తగిన చర్యలు వేగవంతంగా చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

78/78- కోవిడ్-19 రెండవ దశ వ్యాప్తి చెందడం వలన విజయవాడ నగర ప్రజానీకం భయాందోళనలకు గురి అవుచున్నారు. నగరంలో కోవిడ్ వైరస్ సోకిన వారిని నిర్ధారణ చేయుటకు పరీక్షా సెంటర్లు విరివిగా చేపట్టడం ద్వారా వ్యాధిగ్రస్తుల నుండి ఇతరులకు వ్యాప్తి

చెందకుండా నివారణ చర్యలు చేపట్టవచ్చును. వ్యాధి నిర్ధారణ అయిన వారిని క్వారంటైన్, ఐసోలేషన్ సెంటర్లలో చికిత్స ఇవ్వడం వలన వారిని రక్షించడానికి వీలు ఏర్పడుతుంది.

కోవిడ్ వ్యాక్సినేషన్ (ఇంజక్షన్) తీసుకొనుటకు నగర ప్రజలకి ఉన్న అపోహలు తొలగించి వారిని వ్యాక్సినేషన్ కు ప్రోత్సహించుటకు వివిధ సమాచార ప్రచార, మీడియా సాధనాలు, ఆటో మైక్ ప్రచారం, వివిధ కరపత్రాలు పంపిణీ కార్యక్రమం విరివిగా చేపట్టుట ద్వారా, హెల్త్ సిబ్బందిని అవసరానికి అనుగుణంగా ఏర్పాటు చేయుట వంటి చర్యలు చేపట్టవలెను.

పై తెల్పిన కోవిడ్-19 టెస్టింగ్ & ట్రేసింగ్ సెంటర్లు నెలకొల్పుట మరియు వ్యాక్సినేషన్ ప్రోత్సహించుటకు అవసరమైన హెల్త్ సిబ్బందిని వెంటనే ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

79/79- విజయవాడ నగారాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి అనుమతి మంజూరు చేయబడిన వివిధ అభివృద్ధి పథకాలు పూర్తి చేయుటకు అవసరమైన నిధులు, గ్రాంట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి పూర్తిగా నగరపాలక సంస్థ రాబట్టుటకు అవసరమైన ఉత్తర, ప్రత్యుత్తర చర్యలు వేగవంతం చేయుటకు నగరాభివృద్ధి ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఆయా పథకాలు పూర్తి గావించుటకు రాజకీయాలకు అతీతంగా అఖిలపక్షంగా మా వంతు పూర్తి సహకారం అన్ని వేళలందు ఉంటుందని, అందుకు అవసరమైన చర్యలు వేగవంతంగా చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

80/80- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన షాపింగ్ కాంప్లెక్స్ లలో షాపులు, పార్కింగ్ స్థలాల లీజు కేటాయింపులపై సమగ్ర సర్వే నిర్వహించాలని, ఖాళీగా ఉన్న షాపులను, అనధికారికంగా నిర్వహిచబడుచున్న వ్యాపార షాపులను గుర్తించి దాని ద్వారా నగరపాలక సంస్థకు ఆదాయం వచ్చుటకు లీజుకు కేటాయించాలని SC ST సామాజిక తరగతులకు షాపింగ్ కాంప్లెక్స్ షాపుల లీజు కేటాయించుటలో బినామీ పేర్లతో కొనసాగుచున్న షాపు లీజు కేటాయింపులు రద్దుపరచి అర్హులైన నిజమైన లబ్దిదారులకి లీజు కేటాయింపులు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

81/81- విజయవాడ నగరపాలక సంస్థ ప్రతి డివిజన్ లోని పేద, మధ్య తరగతి కుటుంబాలు ఆర్థిక స్వాలంబన సాధించుటకు ఆయా కుటుంబాలలోని మహిళలకు ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నది. కావున నగరపాలక సంస్థ UCD విభాగం ఆధ్వర్యంలో ప్రతి డివిజన్ లో మహిళా కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చి ఉపాధి మార్గం చూపాలని కుట్టు శిక్షణా కేంద్రం టీచరుకి గౌరవ వేతనం నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించు విధంగా తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ బి.హెచ్.ఎస్.వి. జానా రెడ్డి, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

82/82- పాయకాపురం నూజివీడు రోడ్ కండ్రిక IRR జంక్షన్ (భవాని బార్) నందు స్వర్గీయ ఆంధ్రప్రదేశ్ ఆరాధ్య దైవం శ్రీ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి కాంస్య విగ్రహం ఏర్పాటు చేయవలసినదిగా మరియు ఆ సర్కిల్ ను YSR సర్కిల్ గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాము.

83/83- 30వ డివిజన్ YSR కాంగ్రెస్ పార్టీ నాయకులు అయినటువంటి మారుతి శ్రీ మహా విష్ణు గారు విజయవాడ నగరపాలక సంస్థ కార్పోరేటర్ ఎలెక్షన్స్-2020 YSR కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్ అభ్యర్థిగా పోటీ చేయగా కోవిడ్-19 కారణముగా అకాల మృత్యువాత చెందినారు. కనుక, ఆయన జ్ఞాపకార్ధం దేవినగర్ అచ్చంట వెంకటరత్నం నాయుడు బ్రిడ్జి దగ్గర భగీరధ విగ్రహం పక్కన ఆయన విగ్రహం ఏర్పాటు చేయుటకు అనుమతి ఇప్పించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

84/84- 30 వ డివిజన్ దేవినగర్ 8వ లైను అచ్చంట వెంకటరత్నం నాయుడు బ్రిడ్జి వద్ద నుండి వాంబే కాలనీ వెళ్ళే రైల్వే ట్రాక్ వరకు ఎలక్ట్రికల్ SV ల్యాంప్స్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాము.

85/85- బుడమేరు బ్రిడ్జి వద్ద నుండి రాఘవేంద్ర థియేటర్ వైపునకు వెళ్ళే మార్గం కుడి వైపున గల ఖాళీ స్థలం నందు ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాము.

**శ్రీ మహదేవ్ అప్పాజీరావు, 53వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

86/86- 53వ డివిజన్ లో అంగన్వాడీ స్కూల్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

87/87- పశ్చిమ నియోజక వర్గ పరిధిలో ఉన్న ముఖ్యమైన రెండు అవుట్ ఫాల్ డ్రైన్స్ 1) గాంధీ హిల్ అవుట్ ఫాల్ డ్రైన్ 2) నిజాం గేట్ అవుట్ ఫాల్ డ్రెయిన్స్ మరియు విద్యాధరపురం, భవానీపురం, ఊర్మిళానగర్ ప్రాంతంలో ఉన్న అవుట్ ఫాల్ డ్రెయిన్స్ వర్షాకాలానికి ముందుగా ఈ ఎండాకాలంలో పూడికలు తీయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి ఉమ్మడి రమాదేవి, 61వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

88/88- 61వ డివిజన్ ప్రశాంతి నగర్ నందు గతంలో '4' అంగుళాల పైపు లైను కలదు. సదరు ప్రాంతములో జన నివాసములు పెరుగుట వలన సదరు పైపు లైను మార్చి ప్రజల అవసరాల నిమిత్తం పెద్ద పైపు లైను వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

89/89- 61వ డివిజన్ లోని శాంతి నగర్ నాగేంద్ర స్వామి గుడి మెయిన్ రోడ్డు తక్షణమే రిపేరు చేయవలసినదిగా మరియు రవీంద్ర థియేటర్ ఎదురు రోడ్డు కుడివైపు రోడ్డు భాగమంతయు రేపేర్లు చేసి ప్రయాణాలకు అనువుగా చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

90/90- 61వ డివిజన్ దేవినేని గాంధీపురం, పాయకాపురం, ప్రశాంతినగర్, శాంతినగర్, ప్రగతినగర్, ఆదర్శ్ కాలనీ, H బ్లాక్ తదితర ప్రాంతములలో జన స్రవంతి పెరుగుట వలన మరియు ఎన్నో సం.ల క్రితం వేసిన ఎలక్ట్రికల్ పోల్స్ మాత్రమే కలవు. కావున సదరు ప్రాంతములను పరిశీలించి క్రొత్తగా ఎలక్ట్రికల్ పోల్స్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

91/91- 8వ డివిజన్ ఆచార్య రంగా నగర్ నలంద 3వ గేటు పార్క్ రీడింగ్ రూమ్ దగ్గర నుండి బ్లూమింగ్ డేల్ మీదుగా SSS ఇడ్లీ పాక రోడ్డు వరకు సిమెంట్ రోడ్డు వేయవలెనని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

92/92- 23వ డివిజన్ లోని గవర్నర్ పేట నందు గల "మద్దులపల్లి వారి వీధి" షుమారు 100 మీటర్లు మాత్రమే పొడవు ఉన్న చిన్న రోడ్డు. ఈ రోడ్డు బాగా పాడయిపోయి గుంటలు పడినది. NTR సహకార భవనం ఎదురుగా ఉన్న ఈ రోడ్డుకు CC రోడ్డు వేయవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీమతి అవుతు శ్రీశైలజ, 58వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

93/93- 58వ డివిజన్ లోని నందమూరి నగర్ సెంటర్ నందు కట్టాను కొంతభాగం (షుమారు 5 mt) తొలగించి అక్కడ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

94/94- 58వ డివిజన్ లోని ఇందిరా నాయక్ నగర్ లోని పంపు హౌస్ ప్రక్కన గల ఖాళీ ప్రదేశమునకు వాటర్ ట్యాంక్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

95/95- 58వ డివిజన్ లోని పైపుల రోడ్డు, కె.ఎల్.రావు రోడ్డు, కృష్ణా హోటల్ సెంటర్, P&T కాలనీ, శాదీఖానా ఏరియా, YSR కాలనీ మరియు వడ్డెర కాలనీల యందు డ్రైన్స్ పూర్తిగా పాడైపోయినవి. వాటి స్థానములో కొత్తవి నిర్మించుట కానీ లేదా తాత్కాలిక మరమ్మత్తులు చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి యరగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

96/96- 64వ డివిజన్ లో అన్యాక్రాంతం కాబడుచున్న మరియు నిరుపయోగముగా ఉన్న VMC ఖాళీ స్థలాలను, VMC భవనాలను ప్రజలకు ఉపయోగపడే విధముగా మునిసిపల్ వాణిజ్య కాంప్లెక్స్ లను నిర్మించవలసినదిగా కోరుచున్నాము. అలాగే వాటి రాక్షణార్ధము VMC ఖాళీ స్థలాలకు చుట్టూ ప్రహరీ గోడలు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

97/97- 64వ డివిజన్ లో గల శివారు ప్రాంతమైన పాత కుందా వారి కండ్రిక లో కొన్ని నివాస ఇళ్ళ స్థలాలు గ్రామ కంఠం స్థలాలు కావున వాటికి ఇంటి పన్నులు వేసి డోర్ నెంబర్లు ఇవ్వాలని కోరుచున్నాను. డోర్ నెం. లేకపోవుటచే చదువుకునే వారికి మరియు బ్యాంకు ఎకౌంటులకి

ఇతరత్రా డిపార్టుమెంట్లకు ఇవ్వడానికి అడ్రస్ లేకపోవుటచే ఇబ్బంది పడుచున్నారు. దయచేసి డోర్ నెంబర్లు ఇవ్వాలని మునిసిపల్ కార్పోరేషన్ వారిని కోరుచున్నాను.

98/98- 64వ డివిజన్ లో గత కొన్ని ఏళ్లుగా నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వెంటనే పునరుద్దరించవలసినదిగా కోరుచున్నాను. గత 10 సం. ల నుండి రిజిస్ట్రేషన్లు ఆపేశారు. ఈ స్థలాలు ఎసైన్డ్ భూములని G.O. నెంబర్లు సరిగా లేవని 10 సం. ల నుండి రిజిస్ట్రేషన్లను నిలుపుదల చేశారు. TDP ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు షుమారు 4 సం.ల క్రితం రిజిస్ట్రేషన్ల కోసం డబ్బులు కట్టిన వాళ్లకు కూడా రిజిస్ట్రేషన్లు జరగలేదని చెప్పటం జరిగింది. దానితోపాటు ప్రజాశక్తినగర్, రాధానగర్ లలో కూడా రిజిస్ట్రేషన్లను ఆపేయడంతో ఈ ప్రాంతాలలో అమ్మకాలు, కొనుగోళ్ళు కూడా చాలా తగ్గాయి. డబ్బులు అవసరమైన వాళ్ళు బ్యాంకుల్లో తనఖాలు పెట్టే అవకాశం లేక బయట అధిక వడ్డీలకు తాకట్టు పెట్టి అవి కట్టలేక ఇల్లు అమ్ముకునే పరిస్థితులు ఏర్పడ్డాయి. కావున దయచేసి ఇండ్ల రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించాలని కోరుచున్నాను.

99/99- 64వ డివిజన్ లో గల బర్మా కాలనీ, ప్రజాశక్తినగర్, రాధానగర్ మరియు NSC బోస్ నగర్ లలో పార్కుల పరిశుభ్రత మరియు సుందరీకరణ చేయవలసినదిగా కోరుచున్నాను. పార్కు స్థలాలు రోడ్ల కంటే పల్లంగా ఉండటం చేత వర్షాకాలం నీరు నిల్వ ఉంటున్నది. అలాగే స్థానిక విద్యార్థులు ఆటలు ఆడుకునే దానికి వీలుగా లేకుండా గృహ నిర్మాణాల వేస్టేజి, ఇంకా చెత్తా చెదారం వేయుచున్నారు. కావున, వాటిల్లో కొన్ని (children) పార్కు లు చిన్న పిల్లలు ఆడుకునే విధంగా వాటిని రోడ్డు కంటే మెరక చేయాలని కోరుచున్నాను. అలాగే SC కాలనీ, NSC బోస్ నగర్ పార్కులో బాబూ జగజ్జీవన్ రావు గారి పేరు మీద లైబ్రరీ నిర్మించాలని కోరుచున్నాను.

**శ్రీమతి ఇసరపు దేవి, 57వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

100/100- 57వ డివిజన్ G+3 అపార్టుమెంటులో నివాసం ఉండే ప్రజలకు మంచినీటి సమస్య అధికంగా ఉన్నది. కావున ప్రతి అపార్టుమెంటుకు కోరుచున్నాను. అదేవిధంగా అపార్టుమెంటు పైపు లైన్లను మార్చవలసినదిగా కోరుచున్నాను.

101/101- 57వ డివిజన్ లో చిన్న పిల్లలు ఆడుకోవడానికి అపార్టుమెంట్స్ నందు గల పార్కు స్థలాలలో ఆటవస్తువులు, వాకింగ్ చేసుకోవడానికి ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను. సుబ్బరాజు నగర్లో నిరుపయోగముగా ఉన్న వాకింగ్ ట్రాక్ సుందరీకరణ, మరమ్మత్తులు చేయవలసినదిగా కోరుచున్నాను.

102/102- 57వ డివిజన్ అత్యధికముగా పేద ప్రజలు నివాసము ఉండే డివిజన్. డివిజన్ ప్రజలు వివాహములు, ఫంక్షన్లు చేసుకోవడం కోసం రోడ్డు మూసివేసి వివాహ కార్యక్రమములు జరుపుచున్నారు. దానివలన ట్రాఫిక్ సమస్య ఏర్పడుచున్నది. నిరుపయోగాముగా ఉన్న చేపల మార్కెట్టును కళ్యాణమండపంగా మార్చవలసినడిగా కోరుచున్నాను.

**శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబరు మరియు ఇతర 13 మంది T.D.P వార్డు మెంబర్ల ప్రతిపాదన:**

103/103- నగరములో పేదలకు Tidco ద్వారా ఇళ్ళు నిర్మించే కార్యక్రమములో లబ్ధిదారుల నుంచి కొంత నగదును VMC కి చెల్లించడం జరిగినది. తరువాత వారిలో కొంతమందికి గృహాలు రాకపోవటం వలన వారు చెల్లించిన అమౌంట్ తిరిగి ఇవ్వలేదు. కావున ఎవరైతే ఇళ్ళు వస్తాయని VMC కి డబ్బులు చెల్లించారో ఆ డబ్బులను తిరిగి వెంటనే ఇళ్ళు రాని వారందరికీ ఇచ్చివేయాలని కోరుచున్నాము.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

104/104- Tidco లో లబ్ధిదారులకు కేటాయించిన ఇళ్ళను అన్ని రకాల సౌకర్యాలు కలుగ చేసి వారికి అందచేయవలసినదిగా కోరుచున్నాను.

105/105- విలువ ఆధారిత ఆస్తిపన్ను G.O. లను వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచూ ప్రతిపాదన చేయవలసినదిగా కోరుచున్నాను.

106/106- కొత్తగా ఎన్నికైన కార్పోరేటర్లు కొత్త కౌన్సిల్ వచ్చింది కాబట్టి ఎన్నిక కాబడిన వార్డు సభ్యులకు వార్డులో పనులు చేయిన్చుకోవడానికి వార్డు బడ్జెట్ ను కేటాయించవలసినదిగా కోరుచున్నాను.

107/107- నగరంలో 3 సర్కిల్ కార్యాలయములలో ఉన్నటువంటి అధికారులు ప్రజలకు ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉండే విధంగా వారి షెడ్యూల్ ఏర్పాటు చేసుకోవలసినదిగా కోరుచున్నాను.

108/108- 13వ డివిజన్ లోని లక్ష్మీపతి నగర్ కాలనీ చివర రోడ్డు ప్రక్కన మేజర్ అవుట్ ఫాల్ డ్రైన్ ఉన్నది. అది వాడుక లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున ఆ డ్రైన్ ను మూసివేసి వర్షం నీరు పోయే విధంగా 9" వెడల్పు గల చిన్న డ్రైన్ ను ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

109/109- NSM రోడ్డు, కోనేరు వారి వీధి, యలమంచిలి నాగేశ్వరరావు రోడ్డులలో UGD పైపు లైన్లు ఎప్పుడో 30 సం.ల క్రితం వేసినవి. వాటి సామర్ధ్యము చాలక ప్రతిరోజు పొంగి వ్యర్ధ పదార్ధములు రోడ్లు మీదకు వస్తున్నాయి. అప్పటికి ఇప్పటికి గ్రహాలు పెరిగిపోవటం వల్ల UGD లైను చాలా ఇబ్బందికరంగా ఉంది. కావున పాత UGD లైన్లను తీసివేసి పెద్ద లైన్లను వేయవలసినదిగా కోరుచున్నాను.

110/110- తోట వారి వీధి, రామాయణపు వారి వీధి UGD లైన్లు చిన్నవి కావటం వాళ్ళ గృహాలు పెరిగిపోవటం వాళ్ళ చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కోరోజు వ్యర్ధాలన్నీ కూడా రోడ్ల మీదకు వచ్చి తీవ్రంగా ఉంటున్నది. కావున పాత UGD లైన్లు తొలగించి వాటి స్థానంలో పెద్ద లైన్లను వేయవలసినదిగా కోరుచున్నాను.

111/111- 13వ వార్డు లోని కృష్ణ నగర్, పిండిమర సందు UGD లైన్లను మార్చి దానిని మళయాళ స్వామి నగర్ కు కలపవలసినదిగా కోరుచున్నాను.

112/112- ఎలక్ట్రిసిటీ కాలనీ లోని చలపతి రావు ఇంటి రోడ్డు పల్లంగా ఉంది వర్షాకాలం నీళ్లన్నీ రోడ్డు మీదనే ఉంటున్నాయి. కావున ఆ రోడ్డులో నడవాలంటేనే ఇబ్బంది పడుతున్నారు. కావున CC రోడ్డు వేయవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి, 27వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

113/113- 27వ డివిజన్ లో రోజు తడి చెత్త, పొడి చెత్త రెండూ కలుపుకొని 10 టన్నుల చెత్త వస్తుంది. ఈ తడి, పొడి చెత్త తీసుకొని వెళ్ళటానికి రోజు ఇంచుమించుగా 6 ట్రాక్టర్ల ట్రిప్పులు అవసరం ఉంటుంది. కానీ మా డివిజన్ 4 ట్రిప్పుల ట్రాక్టర్ మాత్రమే వస్తున్నాయి. మా డివిజన్ లో ఈ సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నాను.

114/114- 27వ డివిజన్ లో సైడు కాలువలకు అంచులు సరిగా లేవు. సైడు కాలువలకు అంచులు కట్టించవలసినదిగా కోరుచున్నాను.

115/115- 27వ డివిజన్ లో రోజు డ్రైనేజీ పొంగుతూ ఉంటుంది. కానీ రోజు మాకు 1 ఎయిర్ టెక్ మిషన్ ని పంపించవలసినదిగా కోరుచున్నాను.

116/116- 27వ డివిజన్ లో ఒక కమ్యూనిటీ హాలు గురించి సంవత్సరం క్రితం స్థానిక శాసన సభ్యులు మల్లాది విష్ణు గారి దృష్టికి తీసుకొని వెళ్ళి మెమొరాండం ఇవ్వడం జరిగినది. ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తారని మా విన్నపము.

117/117- 27వ డివిజన్ లో కొత్తగా వీధి దీపాలు వేయించాలి.

118/118- కాలువల మీద కల్వర్టులు నిర్మించాలి.

119/119- 27వ డివిజన్ కి డ్రైనేజీకి సంబంధించి సత్యనారాయణపురం పార్కు వద్ద DP స్టేషన్ ని త్వరగా నిర్మించి మా డివిజన్ లో డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నాను.

120/120- STVR మునిసిపల్ హై స్కూల్ కి వాచ్ మెన్ లేరు. త్వరగా వాచ్ మెన్ ని నియమించాలని కోరుచున్నాను.

121/121- 27వ డివిజన్ లో దోమల బెడద ఎక్కువగా ఉంది. ఈ సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నాను.

122/122- STVR మునిసిపల్ హై స్కూల్ లో క్లాసు రూమ్ లో శ్లాబ్ పెచ్చులు ఊడి పడటం వలన తరగతులు నిర్వహించుటకు ఇబ్బందిగా ఉంది. అలాగే లైట్స్, ఫ్యానులు వేయించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ VNDSS మూర్తి (శర్వాణి మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

123/123- డివిజన్ GS రాజు రోడ్డులో గల కర్మల భవనం పూర్తిగా శిధిలావస్థకు చేరుకుంది. దానిని ఆధునీకరించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

124/124- డివిజన్ లో ఆంధ్రరత్న పార్కు లో ఆట వస్తువులు మరియు పర్కరాలు పాడైపోయినందున వాటిని కూడా ఆధునీకరించి, వాకింగ్ ట్రాక్ మరియు వ్యాయామశాలను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

125/125- డివిజన్ లో ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లేనందున వలన తక్షణమే ఆరోగ్య కేంద్రం ఏర్పాటు కొరకు ప్రతిపాదిస్తున్నాను.

126/126- రోడ్లనీ కూడా గుంటలు పడి దెబ్బ తిన్నందుకు రోడ్లను మరమ్మత్తు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

127/127- AKTP హై స్కూల్ లో కొన్ని తరగతి గదులు శ్లాబులు నీరు కారుతున్నందున క్రొత్త గదులను నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి ఉద్దంటి సునీత సురేష్, 1వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

128/128- గాంధీజీ కాలనీ, తుంగం రాములు వీధి, హనుమాన్ నగర్, మురళీ నగర్, పవర్ ఆఫీస్ కట్ట నకు 15 HB పవర్ బోర్లు 5 కావలెను. మరియు డివిజన్ లోని ఎక్కువగా పేద ప్రజలు ఉండటం వలన 10 డబ్బా బోర్లు కావలెను.

129/129- తుంగం రాముల వీధి ప్రెస్ రోడ్, రామ్ గోపాల్ వీధి వెనుక రోడ్డు మరియు ఇందిరా ప్రియదర్శిని కాలనీ, రేల్లిస్ బజారు నందు డ్రైనేజీ సమస్యలు అధికంగా ఉన్నవి.

130/130- హనుమాన్ నగర్ రైల్వే క్యాబిన్ పక్కన రైల్వే గోడ కట్టడం వాళ్ళ షుమారు 70 మంది ఇళ్ళకు దారి లేకుండా పోయింది. వాళ్ళ దారి కోసం 5, 6 ఇల్లు పోతాయి. వాళ్ళకు దారి కావాలి.

ఊర్మిళానగర్ ఫ్లై-ఓవర్ ప్రక్కన హై టెన్షన్ వైరు వేయడం వాళ్ళ 7 ఇళ్ళు పోతాయి. 7 కుటుంబాలకు ప్రత్యామ్నాయం చూపాలి.

131/131- 1వ డివిజన్ లోకి షుమారు 120 LED వీధి దీపాలు కావలెను.

132/132- డ్వాక్రా గ్రూపులకు కమ్యూనిటీ హాలు, డివిజన్ లోని పేద ప్రజల పిల్లలకు ఆహ్లాదకరంగా ఉండటం కొరకు పార్కు కావలెను.

133/133- YSR ఆరోగ్య కేంద్రమును ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

134/134- డివిజన్ లోని పేద ప్రజలకు వాటర్ రిజర్వాయర్ కావలెను.

135/135- డివిజన్ లోని ప్రజలకు గ్రంధాలయం, కమ్యూనిటీ హాలు, యువకులకు "జిమ్" ఏర్పాటు చేయవలెను.

136/136- బుడమేరు కాలువ, రెవీస్ కాలువ వంతెనకు రైలింగ్ వేయించాలి.

137/137- షిరిడి సాయి నగర్, ఆదర్శ కాలనీ, మురళీ నగర్, హనుమాన్ నగర్, టీచర్స్ కాలనీలకు సైడు కాలువలు కావలెను.

**శ్రీమతి బంకా శకుంతలా దేవి, 25వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

138/138- దుర్గా అగ్రహారం, కొత్త వంతెన నుండి రెవీస్ కెనాల్ కాలవ ఒడ్డు నందు పార్కు & వాకింగ్ ట్రాక్, ఓల్డ్ ఎంప్లాయిమెంట్ ఆఫీసు వరకు.

139/139- అరండల్ పేట సంజీవయ్య కాలనీ నుండి రేవీస్ కెనాల్ కాలువ ఒడ్డు 11 రేవులు రిపేరు చేయవలెను.

140/140- కొత్త వంతెన నుండి కాలవ ఒడ్డు రోడ్డు ఓల్డ్ ఎంప్లాయిమెంట్ ఆఫీసు వరకు సైడ్ కాలువ కట్టవలెను.

141/141- వారణాసి వారి వీధి, (మైసూర్ కేఫ్ రోడ్డు) అయినఓలు వారి వీధి ½ పార్టు రోడ్డు వేయవలెను.

142/142- చాపరాల వారి వీధి, సెప్రూా వీధి, ½ పార్టు రోడ్డు వేయవలెను.

143/143- దాసు వారి వీధి రోడ్డు కుంగినది. ఎత్తు రోడ్డు వేయవలెను.

144/144- గోగా వారి వీధి, జలీల్ వీధి, రోడ్డు వేయవలెను.

145/145- మహబూబ్ సుబానీ వీధి, సైడ్ కాలువ రిపేరు చేయవలెను.

146/146- కూర్మయ్య వంతెన వద్ద ఎంక్రోచ్మెంట్స్ తీయించవలెను.

147/147- శాస్త్రి రోడ్డు నందు L&T సైడు కాలువలు గ్యాపులు కలవు.

148/148- కూర్మయ్య రోడ్డు, సైడు కాలవ కల్వర్టు రిపేరు, కొత్తవంతెన రోడ్డు, సైడు కాలవ కల్వర్టు రిపేరు, సెప్రూా వీధి ప్రక్కన కలవ ఒడ్డు కల్వర్టు రిపేరు.

149/149- కొత్త వంతెన బై పాస్స్ రోడ్డు కొల్లిపర వీధి నుండి మల్లెల శ్రీరమ మూర్తి రోడ్డు వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేదు.

150/150- నంబూరి వారి వీధి, అంకమ్మ తల్లి గుడి దగ్గర, కాలువ రిపేరు.

151/151- ఉర్దూ స్కూల్, కాజా వెంకటేశ్వర రావు స్కూల్స్ నందు నైట్ వాచ్ మెన్ కావలెను.

152/152- అల్లూరి సీతారామరాజు వంతెన నుండి వినోదా టాకీస్ 10 కరంటు స్తంభాలు, 100 (LED) లైట్స్ ఏర్పాటు చేయవలెను.

**<u>శ్రీ కొంగితల లక్ష్మీపతి, 29వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

153/153- సైడు కాలువలను నిర్మించాలి.

154/154- ఇందిరా కాలనీ సబంధించి డ్రైనేజీ కొత్త లైను వెయ్యాలి.

155/155- మధురానగర్ మెయిన్ రోడ్డులో స్పీడు బ్రేకర్లు నిర్మించాలి.

156/156- అంగన్వాడి కేంద్రాలలో బాత్ రూమ్ లు, వాటర్ బోరు వేయించాలి.

157/157- V.V.నరసరాజు రోడ్డు నుండి శివాలయం వరకు CC రోడ్డు నిర్మించాలి.

158/158- సాయిబాబా కాలనీ వాటర్ పైపులో డ్రైనేజీ వాటర్ కలుస్తుంది. ఈ సమస్యను పరిష్కరించగలరు.

159/159- R.U.B. త్వరితగతిన పూర్తి చేయాలి.

160/160- కర్మల భవనమునకు కాంపౌండ్ వాల్ మరియు రేవు కట్టించాలి.

161/161- దోమల బెడద ఎక్కువగా ఉంది.

162/162- కొత్త వీధి దీపాలు వేయాలి.

**<u>శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

163/163- కడియాల వారి వీధి, చలమల వారి వీధి, అంబేద్కర్ కాలనీ గిరిపురం, న్యూ గిరిపురం డ్రైనేజీ సమస్యలు అధికముగా ఉన్నవి.

164/164- అంబేద్కర్ కాలనీ, సీతారాంపురం పాపయ్య వీధి, ఫారెస్ట్ వారి వీధి బంకపల్లి వారి వీధిలో అధికముగా వాటర్ సమస్య ఉన్నది.

165/165- చోపూరి పురుషోత్తం వీధి, జిల్లా రాములు వీధి పండి యోషఘు వీధి, వాటర్ ట్యాంక్ రోడ్డు, RCH చర్చి రోడ్లు వేయాలి.

166/166- SC ప్రజల డివిజన్ లో ఎక్కువగా ఉన్నందువలన వారికి ఒక కమ్యూనిటీ హాలు కట్టించవలసినదిగా కోరుచున్నారు.

167/167- తరిమెల్ల నాగిరెడ్డి వీధి, ఇస్మాయిల్ వీధి, డిల్లీ కోటమ్మ వీధి, ఇందుపల్లి జయరాజు వీధి, జిల్లా రాములు వీధి, చిలకా ప్రసాద్ వీధి, బొంగరాల మోషే వీధి, బొప్పూరి పురుషోత్తం వీధి, పంది ఏసేబు వీధి, మీ సేవా పక్క రోడ్డు. ఈ వీధులలో సైడు కాలువ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. కొన్ని వీధులలో కొత్త సైడు కాలువలు నిర్మించాలి.

168/168- 24వ డివిజన్ లో పేద ప్రజలు ఎక్కువగా ఉండడం వలన వారికి ఇంటికి ఒక్క మంచినీటి పంపు వేయించవలసినదిగా కోరుచున్నాను.

169/169- 24వ డివిజన్ లో ముఖ్యంగా మంచినీరు, డ్రైనేజీ నీరు కలిసి వస్తున్నాయి. ప్రజలు ఆ నీరు త్రాగుచున్నారు కావున వీలైనంత త్వరగా ఈ సమస్యను పరిష్కరించవలసినదిగా కోరుచున్నాను.

170/170- 24వ డివిజన్ లో రిలయన్స్ మార్ట్ పక్కన రోడ్డు ఖాళీగా ఉండడం వలన ప్రజలు అక్కడ చెత్త వేస్తున్నారు. కావున ఆ ప్రదేశంలో చిన్న పార్కు కట్టించినచో ప్రజలు ఉదయం పూట వ్యాయామానికి, మార్నింగ్ వాకింగ్ కి ఉపయోగించుకోగలరు.

171/171- 24వ డివిజన్ లో తరచూ వీధి దీపాలు పోతున్నాయి. మచి వీధి దీపాలు వేయించగాలరని కోరుచున్నాను.

172/172- 24వ డివిజన్ లో శాతవాహన కాలేజీ గోడ చిన్నదిగా ఉండడం వలన లోపలి నుండి పడేసే చెత్త ఇతర సామానులు వేయడం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కావున అక్కడ గోడ పెద్దదిగా కట్టించగలరని కోరుచున్నాను.

**శ్రీమతి వీరమాచనేని లలిత, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

173/173- 28వ డివిజన్ లోని భానూ నగర్ లో 2వ లైను చివర, 3వ లైను నందు కచ్చా రోడ్లు ఉన్నవి. ఆ రోడ్లలో నడుచుటకు కూడా ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. వర్షాకాలం నందు సైడు డ్రైన్ లు లేకపోవుట వలన నీరు కూడా ఎటూ పోవుటకు లేక ఇబ్బందిగా ఉన్నది. కావున, 2, 3 లైనుల యందు CC రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైను, సైడ్ డ్రైన్ లు నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

174/174- 28వ డివిజన్ లోన కుట్టు శిక్షణా కేంద్రం మన కార్పోరేషన్ తరపున లేదు. అక్కడ పేద, మధ్య తరగతి వారు చాలామంది ఉన్నారు. వారి జీవనోపాధికి కుట్టుశిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

175/175- 9వ డివిజన్ లోని జ్యోతి కన్వెన్షన్ వద్ద గల కెనరా టవర్స్ రోడ్డు అధ్వాన్నంగా ఉన్నది. కావున CC రోడ్డు వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బాలి గోవిందు, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

176/176- బాలి గోవిందు అను నేను 36వ డివిజన్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న నా డివిజన్ పరిధిలోని హనుమాన్ పేట పార్కు పూర్తిగా పాడైనది. గతంలో ప్రహరీ గోడ పగలు కొట్టి వదిలివేయడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమై, అసంఘికుల వల్లస్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

ట్రావెల్ బస్సులు వారు అక్కడ నిలిపి లోడింగ్ చేసుకోవడం, అక్కడే బస్సులను కడగటం, మలమూత్ర వసర్జన వంటి కార్యక్రమములు నిర్వహించుట వల్ల తీవ్ర పారిశుద్ధ్య సమస్య కలుగుటయే కాకుండా వాహనములు పార్కింగ్ చేయుట వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నవి. ట్రావెల్ బస్సు యజమానులకు గతంలో వేరొక ప్రదేశం చూపినప్పటికీ అక్కడకి వెళ్ళకుండా సదరు రోడ్డు నందు పార్కు ప్రక్కన పార్కింగ్ చేయుటను నివారించి సమస్యను పరిష్కారం చేయవలసినదిగా తెలియజేస్తున్నాను.

177/177- బాలి గోవిందు అను నేను 36వ డివిజన్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న నా డివిజన్ పరిధిలోని గాంధీనగర్ నందలి నారాయణ స్వామీ హోటల్ నకు ఆనుకొని ఉన్న నగరపాలక సంస్థకు సంబంధించి ఉన్న ఖాళీ స్థలము ఎన్నో ఏళ్లుగా నిరుపయోగముగా ఉందని అక్కడ ఒక షాప్పింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి దానికి మహాత్మాగాంధీ పేరుగా నామకరణం చేయాలని ప్రతిపాదిస్తున్నాను.

178/178- బాలి గోవిందు అను నేను 36వ డివిజన్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న నా డివిజన్ పరిధిలోని గాంధీనగర్ రాజగోపాలాచారి మార్కెట్ సముదాయం పురాతనం అగుట వల్ల ప్రమాదకరంగా ఉందని దాన్ని పరిశీలించాలని మరియు వ్యాపార కూడలి అయినందున ప్రస్తుతం సదరు మార్కెట్ నందలి వ్యాపారులను వేరొక ప్రాంతానికి తరలించి పాడైన మార్కెట్ స్థానములో అండర్ పార్కింగ్ సౌకర్యంతో కూడిన బహుళ అంతస్తు మోడరన్ మార్కెట్ నిర్మాణం చేపట్టడం వల్ల నగరపాలక సంస్థకు ఆదాయం వస్తుందని తెలియజేస్తూ, దీనికి తగిన కార్యాచరణ చేపట్టాలని ప్రతిపాదిస్తున్నాను.

179/179- గాంధీనగర్ కరీమ్ హోటల్ వద్ద, శారదా కాలేజీ వద్ద, సీతన్నపేట మొదలగు అనేక ప్రదేశాలలో సైడ్ డ్రైన్స్ నుండి పాడైన మురుగునీరు రోడ్ల మీదకి వచ్చుట వల్ల ప్రజలు ఇబ్బని పడుతున్నారని సమస్యను పరిష్కరించాలి.

180/180- డివిజన్ పరిధి లోని అనేక వీధులలో విద్యుత్ దీపాలు లేని ప్రదేశాలలో వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

181/181- 17వ డివిజన్ లో ఇంటిపన్నుపై పేరు మార్పు కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

182/182- 17వ డివిజన్ లో నేతాజీ బ్రిడ్జి దగ్గర ప్రజల రాకపోకలకు వీలుగా అండర్ పాస్ (సబ్ వే) ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

183/183- రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి పేదవాడి సొంత ఇంటి కళను నిజం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి గారికి ధన్యవాదములు తెలుపుచున్నాను. అదేవిధంగా స్థానిక 17వ డివిజన్ లో 1846 ఇళ్ళకు హామీపత్రాలను ఇవ్వడం జరిగింది. వాటిని వెంటనే పట్టలుగా ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

184/184- ఆంధ్రరాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన రెడ్డి గారు ఆనాడు ప్రతిపక్షంలో ఉండగా ఇచ్చిన మాట ప్రకారం కృష్ణలంక ప్రాంత వాసుల చిరకాల స్వప్నమైనటువంటి రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నందుకు ముఖ్యమంత్రివర్యులకు మరియు తూర్పు నియోజకవర్గ ఇంచార్జి దేవినేని అవినాష్ గారికి స్థానిక 17వ డివిజన్ తారకరామనగర్ ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలుపుచున్నాను.

**<u>శ్రీమతి అత్తలూరి ఆదిలక్ష్మి, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

185/185- 48వ డివిజన్ లోని ఆళ్ళ నాగయ్య వీధి మరియు గుండు రామారావు వీధులలో నూతన సిమెంట్ రోడ్డు నిర్మించాలని ప్రతిపాదించుచున్నాను.

186/186- 48వ డివిజన్ లోని 154, 155 సచివాలయములు కొండ ప్రాంతం పై భాగంలో ఉండుట వలన NET సరిగా రావటం లేదు. దానివలన ఎక్కువ సమయము వృధా అవుతుంది. మరియు మా డివిజన్ లోని పెద్దలు కొండ ప్రాంతం పై భాగానికి వెళ్ళటానికి తీవ్ర ఇబ్బందులు పై భాగానికి వెళ్ళటానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున ఈ రెండు సచివాలయములు క్రింద రోడ్డు మీదకి మార్చవలెనని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ మరుపిళ్ళ రాజేష్, 51వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

187/187- 51వ డివిజన్ లో పడాల వారి వీధిలో నాగేంద్ర స్వామి పుట్ట వద్ద రిటైనింగ్ గోడ నిర్మాణము వెంటనే చేపట్టాలని ప్రతిపాదించుచున్నాను.

188/188- అన్నపూర్ణ దేవి స్కూల్ నందు PET మాష్టారును నియమించుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

189/189- 51వ డివిజన్ లో కుమ్మరి వీధులలో UGD డ్రైనేజీ నీరు over flow సమస్య, L&T వారు నిర్మించిన కాలువలలో మురికి నీటి పారుదల సమస్యను వెంటనే పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

190/190- 51వ డివిజన్ లో శ్రీ శివకోటి నరసింహాచారి నీటి రిజర్వాయర్ మరమ్మత్తులను వెంటనే చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి భీమిశెట్టి ప్రవళిక, 3వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

191/191- గుణదల YSR కాలనీ మెయిన్ రోడ్డు సైడ్ డ్రైనేజీ బ్లాకు మరియు బ్యాక్ సైడు పోల్స్, వీధి లైట్స్ వెయ్యాలి.

192/192- లూర్దు నగర్ సమాధుల బ్యాక్ సైడ్ కొండ మీదకి వాటర్ పైపు లైను పెద్దది వెయ్యాలి. భూస్టర్ పెట్టాలి.

193/193- రామచంద్రనగర్: వినాయకుడి గుడి రోడ్డు కొత్తది వెయ్యాలి.

194/194- కామినేనినగర్: డొంక రోడ్డు సైడ్ డ్రైనేజీ లెవల్స్ సరిగా లేవు. దానిని సరి చెయ్యాలి.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

195/195- కుమ్మరి బజార్ లో కొన్ని రోడ్లు ఎత్తు పెంచవలెను మరియు పైపు లైన్ కోసం త్రవ్విన రోడ్డు, సైడ్ డ్రైన్ లు మరమ్మత్తులు చేయవలెను.

196/196- ఓల్డ్ ప్రతిభానికేతన్ రోడ్డులో కొండ ప్రాంతం వారికి డ్రైన్ సైడ్ డ్రైన్ లతో రోడ్డు నిర్మించవలెను.

197/197- బెత్లెహెం నగర్ క్వారీ లో డ్రైన్ సౌకర్యంతో రోడ్డు నిర్మించవలెనని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి, 62వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

198/198- 62వ డివిజన్ లోని రోడ్లు అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. రోడ్లు వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాము.

199/199- 62వ డివిజన్ లో ప్రధాన సమస్య డివిజన్ లో ఇంతవరకు కళ్యాణమండపం లేకపోవడము. అందువలన 62వ డివిజన్ లో కళ్యాణమండపం కట్టవలసినదిగా ప్రతిపాదిస్తున్నాము.

200/200- 62వ డివిజన్ లోని పార్కులు ఖాళీగా ఉన్నవి. వాటిలో అంగన్ వాడీ పాఠశాలలను నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాము. తద్వారా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయవచ్చు.

201/201- 62వ డివిజన్ లోని పార్కులకు సంబంధించి ప్రహరీ గోడలు మరియు వాటికి గేట్లు అమర్చవలసినదిగా ప్రతిపాదిస్తున్నాము.

202/202- 62వ డివిజన్ లో సచివాలయాలకు సంబంధించి చుట్టూ ప్రహరీ గోడ మరియు వాటికి గేట్లు అమర్చవలసినదిగా ప్రతిపాదిస్తున్నాము.

203/203- 62 వ డివిజన్ లోని మరియు VMC లోనే మంచి పేరున్న పాఠశాల మన పుచ్చలపల్లి సుందరయ్య హై స్కూల్. ఈ హై స్కూల్ నందు నూతన తరగతి గదులు త్వరితగతిన నిర్మించాలి మరియు మరో పాఠశాల చలసాని సూర్యప్రకాష్ పాఠశాల నందు ప్రహరి గోడ నిర్మించుటకు ప్రతిపాదిస్తున్నాము.

204/204- 62వ డివిజన్ నందు 7 అపార్టుమెంట్లు రాధానగర్ దగ్గర త్రాగు నీటి సమస్య కలదు. ఈ ఏరియాలో కొంత భాగము వాటర్ పైపు లైను లేదు. అందువలన ఈ రాధానగర్ లోని ఈ భాగమునకు వాటర్ పైపు లైన్ ను మరియు 62వ డివిజన్ నందు నీటి సమస్య తీర్చుటకు 10 బోరింగ్ పంపులు వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాము.

205/205- 62వ డివిజన్ లోని కొన్ని ప్రాంతాలలో వీధి దీపాల కొరత ఉన్నది. వాటి స్థానంలో కొత్తవి వేయుటకు ప్రతిపాదిస్తున్నాము.

206/206- 62వ డివిజన్ లో అతి ప్రధాన సమస్య పారిశుధ్ధ్య కార్మికుల కొరత మరియు సానిటేషన్ కు సంబంధించి తోపుడు బండ్లు, డస్ట్ బిన్లు, ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాము.

207/207- 62వ డివిజన్ లో సైడ్ కాలువలు అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. వాటిని కొత్తగా నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాము.

208/208- 62వ డివిజన్ లోని పాకిస్తాన్ కాలనీ, LBS నగర్, పటేల్ నగర్ మొదలగు ప్రాంతాలలో ఇళ్ళ పట్టాల రేగ్యులరైజేషన్ మరియు సేల్ దీద్ లు ఇప్పించుట మరియు ఇళ్ళ పట్టాలకి సంబంధించి ఎండార్సుమెంట్లు ఇవ్వవలసినదిగా ప్రతిపాదిస్తున్నాము.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 34వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

209/209- విజయవాడ నగర ప్రజలకు కరోనా వైరస్ మహమ్మారి నుండి రక్షించినందుకు ఆనాటి నుండి ఈనాటి వరకు మాన్యశ్రీ ముఖ్యమంత్రివర్యులు Y.S.జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు గౌరవ మంత్రివర్యులు వెలంపల్లి శ్రీనివాసవాస రావు గారు మరియు గౌరవ శాసన సభ్యులు మల్లాది విష్ణు గారి సహాయ సహకారాలతో అహర్నిశలు కృషి చేసిన VMC కమీషనరు శ్రీ ప్రసన్న వెంకటేష్ గారికి మరియు వారి బృందానికి, పారిశుధ్ధ్య కార్మికులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ తీర్మానించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

210/210- 34వ డివిజన్ లో పెండింగ్ లో ఉన్న వర్కులు అన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోగలరు.

211/211- ఇటీవలే ఎన్నికైన నూతన కౌన్సిల్ గా ఏర్పడిన మా గౌరవ కార్పోరేటర్లకు కార్పోరేషన్ Act పుస్తకాన్ని అందించ దిశగా చర్యను తీసుకోవాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

212/212- రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని L&T వారిచే పెండింగ్ ఉన్న సైడ్ డ్రైన్స్ వర్క్స్ పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

213/213- 2019 లో జరిగిన ఎలెక్షన్ల ద్వారా అఖండ విజయాన్ని సొంతం చేసుకుని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి మానిఫెస్టోలో పొందుపరచిన నవరత్నాలు ద్వారా అలాగే ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించే నేపధ్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా 4 ½ లక్షల మందికి ఉద్యోగ ఉపాధి కల్పించిన మాన్యశ్రీ

ముఖ్యమంత్రివర్యులు శ్రీ Y.S.జగన్ మోహన్ రెడ్డి గారికి ఈ కౌన్సిల్ సాక్షిగా అభినందనలు తెలియజేస్తూ తీర్మానించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

214/214- నగర పరిధిలో 64 వార్డులలో ఆయా గౌరవ కార్పోరేటర్ల అభ్యర్ధన మేరకు Speed Breakers వేసే దిశగా చర్యలు తీసుకోగలరని ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బలసాని మణిమ్మ, 35వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

215/215- 35వ డివిజన్ లో ఉన్న రజకులకి CK రెడ్డి రోడ్డు కాలువ వెంబడి దోభిఖానా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

216/216- 35వ డివిజన్ లో పలు చోట్ల జనం కోరిక మేరకు స్పీడ్ బ్రేకర్స్ జోసఫ్ వీధి, నాడార్ వీధి, డేవిడ్ వీధి, కౌతా సుబ్బారావు వీధిలో తక్షణమే వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాము.

217/217- 35వ డివిజన్ లో అంగన్ వాడీ స్కూల్స్ ఇళ్ళ మధ్యలో ఉన్నాయి. వాటిని ఇళ్ళ మధ్యలో కాకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. అలాగే డివిజన్ లో ఉన్న కమ్యూనిటీ హాల్ అందరికీ అందుబాటులో ఉండేలా చూడమని ప్రతిపాదించుచున్నాను.

218/218- 35వ డివిజన్ లో ఉంటున్న ప్రజలందరికీ ప్రతి నెలా అందుబాటులో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించేలా ఏర్పాటు చేయమని ప్రతిపాదించుచున్నాను.

219/219- 35వ డివిజన్ లో బాగా దోమల బెడద ఉన్న కారణంగా దానికి తగు నివారణ చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. అలాగే కౌతా వారి స్కూలు దగ్గర ఒక కొత్త స్ట్రీట్ లైట్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

220/220- 35వ డివిజన్ లో గల డ్వాక్రా మహిళలకు కొత్త ఋణాలు మరియు డ్వాక్రా గ్రూపుల ఏర్పాటుకు అనుమతి వచ్చేలా చేయమని ప్రతిపాదించుచున్నాను.

221/221- 35వ డివిజన్ లో CK రెడ్డి రోడ్డు సైడు కాలువ సుందరీకరణ మరియు వాకింగ్ ట్రాక్ అలాగే పార్కు తక్షణమే ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. అలాగే డివిజన్ లో ఉంటున్న యువతీ యువకులకు వ్యాయామశాల ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

222/222- 35వ డివిజన్ లో CK రెడ్డి రోడ్డు వెంబడి (కౌతా సుబ్బారావు స్కూల్ ప్రక్కన) నివాసం ఉంటూ పనులు చేసుకుంటున్న చెక్కల పని వారికి అదే స్థలములో వారికి ఇళ్ళు నిర్మించి ఉపాధి ఇప్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

223/223- UGD మెయిన్ టెనెన్స్ గాంధీనగర్ కి మార్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి పడిగపాటి చైతన్య రెడ్డి, 42వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

224/224- 42వ డివిజన్ పరిధిలో ఆర్య వైశ్యుల సంఘం యొక్క కోరిక మేరకు వాసవీమాతా మందిరము నిర్మించుకొనుటకు స్థలమును కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

225/225- క్రాంబే రోడ్డును YSR రోడ్డుగా పేరు మార్చవలసినదిగానూ మరియు సదరు రోడ్డు నందు అనగా శివాలయం సెంటర్ వింగ్ వద్ద YSR గారి విగ్రహం ఏర్పాటు చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

226/226- 42వ డివిజన్ నందు ఖాళీ స్థలము ఎక్కువగా ఉన్నందున ఏదైనా ఒక స్థలము నందు VMC షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించిన యెడల VMC వారికి ఆదాయం వచ్చు విధంగా మరియు చిరు వ్యాపారస్తులకు ఉపయోగం కలుగునట్లు తగు చర్యలు తీసుకొనవలసినదిగాను మరియు నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ పై అంతస్తును నిర్మించిన యెడల కాపు భవనంగా ఉపయోగించుకొనుటకు వీలుగా ఉంటుంది. కావున సదరు నిర్మాణము వెంటనే పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మైలవరపు రత్నకుమారి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

227/227- 44వ డివిజన్ లోని లేబరు కాలనీలో గల కచ్చా డ్రైన్లను తొలగించి మెయిన్ డ్రైన్ లో కలపవలెనని ప్రతిపాదించుచున్నాను.

228/228- 44వ డివిజన్ లోని లేబరు కాలనీలో గల ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం వెనుక ఉన్న స్థలంలో మహిళలకు గతంలో వెల్ఫేర్ సెంటర్ లో ఉపాధి కోసం కుట్టు మిషన్ నేర్పించి ఉపాధి కలుగ చేసినట్లుగా ఖాళీ స్థలములో హాల్ నిర్మించి ఉపాధి ఏర్పాటు చేయవలెను. మరియు డ్వాక్రా మహిళలకు మీటింగు హాల్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

229/229- 44వ డివిజన్ లోని లేబరు కాలనీలో గల పార్కులను ఆధునీకరణ చేసి వాటిలో ఒక దానిలో పెద్దలకు వాకింగ్ ట్రాక్ మరియు వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేయాలి. మరొక పార్కులో చిల్డ్రన్ పార్కు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

230/230- 44వ డివిజన్ లోని 6 బిల్డింగుల వెనుక గల స్థలంలో పాములు, దోమలు మరియు మురికి నీరు రాకుండా చదును చేసి సుందరీకరణ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

231/231- 44వ డివిజన్ లోని కొండబడిలో ఉన్న 156, 157, 159, 139 సచివాలయమును సిమెంట్ రోడ్డు వద్ద గల కమ్యూనిటీ హాలుకు తరలించి 100 సంవత్సరాలు చరిత్ర గల్గిన GNR నగపాలక సంస్థ స్కూలును రీ-ఓపెన్ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

232/232- 44వ డివిజన్ లోని సొరంగం కొండ ప్రాంతం నుండి 4 సంభాల సెంటర్ వరకు గల కొండ ప్రాంతములో డ్రైన్లను, మెట్లను మరియు తుప్పు పట్టిన వాటర్ పైపులను తొలగించి కొత్త పైపులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్, 12వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

233/233- 12వ డివిజన్ నందు అంగన్ వాడీ కేంద్రం లేదు. ఈ డివిజన్ లో అంగన్ వాడీకి వచ్చు వారు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున, అంగన్ వాడీ కేంద్రమును ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదలు:</u>**

234/234- 13వ డివిజన్ లో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉన్నది. పిల్లలను, పెద్దలను కరుస్తూ ఉండటం వలన ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. కావున కుక్కలు కరిచినపుడు వాడే Anti – Rabis వాక్సిన్ ను మనకున్నటువంటి ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచవలసినదిగా కోరుచున్నాను.

235/235- నగరంలో ఎన్నికైన 64 మంది వార్డు మెంబర్లకు ఒక్కొక్క మెంబరుకు రెండేసి చొప్పున పబ్లిక్ కుళాయిలను మెయిన్ రోడ్లలో వేయించేందుకు అవకాశము కల్పించవలసినదిగా కోరుచున్నాను.

ప్రతి డివిజన్ లోను వీధి లైట్లు పాడై వెలగడం లేదు. కావున వెలగని వీధి లైట్ల స్థానములో కొత్త లైట్లు వెంటనే వేయించవలసినదిగా కోరుచున్నాము.

డివిజన్ లో పాడైన BT రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేయించవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీమతి బెల్లం దుర్గ, 15వ వార్డు మెంబరు గారు మరియు డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదనలు:</u>**

236/236- 15వ డివిజన్ లోని సాయిరామ కట్ పీసెస్ రోడ్డులో గల అవుట్ ఫాల్ డ్రైన్ షుమారుగా 4 అడుగుల వెడల్పు, లోతు 6 అడుగులు ఉన్నవి. ఆ యొక్క డ్రైన్ ప్రక్కన నివసించు వారి పిల్లలు సదరు డ్రైన్ లో పడిపోవుచున్నారు. కావున ఆ డ్రైన్ కు గ్రిల్స్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

237/237- 15వ డివిజన్ లోని సాయిరామ్ కట్ పీసెస్ రోడ్డు నుండి 20 MLD అవుట్ ఫాల్ డ్రైన్ లేకపోవటం వలన కృష్ణా నదీ తీర ప్రాంతం లోని వివిధ రోడ్లలోని డ్రైన్ నీళ్ళు అన్నియు సాయి కట్ పీసెస్ రోడ్డులో నుండి కృష్ణా నదిలో కలుస్తున్నవి. ఆ డ్రైన్ వలన కృష్ణా నది పొంగినప్పుడు అచట నుండి నీరు గాంధీ కాలనీ, యర్రబోతు వారి వీధి, సాయిరామ్ కట్ పీసెస్ రోడ్డు, కృష్ణవేణి నదిలో ప్రజల ఇళ్ళు మునిగిపోవుచున్నవి. కావున ఆ యొక్క డ్రైన్ కృష్ణా నదిలో కలవకుండా 20 MLD పంపింగ్ స్టేషన్ లో కలుపవలెను. దానివలన కృష్ణా నది వచ్చినపుడు ఈ ప్రాంత ప్రజలు ఇబ్బంది లేకుండా యుందురు. కావున ఆ యొక్క అవుట్ ఫాల్ డ్రైన్ ను నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

238/238- 15వ డివిజన్ లోని ఈనాడు కాలనీలో గల సాయిరాం స్ట్రీట్,

1) ఠాగూర్ రోడ్డు లోని డోర్ నెం.61-23-11D నుండి డోర్ నెం.61-22/1-22 వరకు, 2) శివ గంగా భవాని రోడ్డు డోర్ నెం.61-25/4-5D నుండి దత్త సాయి అపార్టుమెంటు వరకు

3) రాయిపాటి సత్యయ్య వీధి డోర్ నెం.61-25/1-9C నుండి end point వరకు 4) రాయిపాటి వెంకట రమణా రోడ్డు Dr.No.61-25/5-9 నుండి end point వరకు 5) కొల్లిపర వారి వీధిలో డోర్ నెం.61-25-2/9 నుండి end point వరకు 6) రాయిపాటి సత్యయ్య వీధి నుండి పాత STP రోడ్డు వరకు గల రోడ్డు చాలా అధ్వాన్నముగా యున్నది. ప్రజలు రాకపోకలకు చాలా ఇబ్బందులు పడుచున్నారు. కావున, పైన తెలిపిన రోడ్లకు సిమెంట్ రోడ్లు వేయవలసినదిగా కోరుచున్నాను.

239/239- 15వ డివిజన్ లోని యర్రబోతు వారి వీధి, నీలవేణి రోడ్డు, VM రంగా రోడ్డు, శివ శంకర రోడ్డు, కృష్ణవేణి రోడ్డు, సాయి కట్ పీసెస్ రోడ్డులకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైను వేసినారు. కావున ఈ రోడ్లలో ప్రజలు రాకపోకలకు చాలా ఇబ్బందులు పడుచున్నారు. కావున ఆ యొక్క రోడ్డులకు సిమెంట్ రోడ్డులు వేయవలసినదిగా కోరుచున్నాను. మరియు రఘు రోడ్డునకు సైడు కాలువలు లేకపోవుట వలన వర్షం నీరు పోవుటకు మార్గం లేదు. వర్షాకాలము ప్రజలు ఇబ్బందులకు గురి అగుచున్నారు. కావున రఘు రోడ్డునకు సైడు కాలువలు నిర్మించవలెను.

240/240- 15వ డివిజన్ లో రామలింగేశ్వర్ నగర్ చివరి ప్రాంతమైన గాంధీ కాలనీ, గులాబీతోట ఏరియా మరియు ఈనాడు కాలనీ ప్రాంతం వారు మంచినీరు లేక చాలా ఇబ్బందులకు గిరి అగుచున్నారు. కృష్ణానది ప్రక్కన ఉండి కూడా త్రాగడానికి నీరు లేక అలమటించిపోవుచున్నారు. ఈ యొక్క ప్రాంతమునకు 15వ ఫైనాన్సు లో వాటర్ ట్యాంక్ శాంక్షన్ అయి ఉన్నది అన్నారు. కానీ ఆ యొక్క ఫైనాన్స్ లో శాంక్షన్ అయినదా లేదా లేకపోతే శాంక్షన్ చేసి ప్రజల ఇబ్బందులను గమనించి ఆ యొక్క వాటర్ ట్యాంక్ ను శాంక్షన్ చేయవలెను.

241/241- 15వ డివిజన్ లోని గాయత్రీ రోడ్డు నుండి ఈనాడు కాలనీ వరకు గల ప్రాంతము లోని పిల్లలు చదువుకొనుటకు 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు హై స్కూల్ లేనందున ఈ ప్రాంత పిల్లలు చదువుకొనుటకు హైవే రోడ్డు క్రాస్ అవుతుంటే పిల్లలకు ప్రమాదము కలిగి చనిపోవుచున్నారు. కావున గాంధీ కాలనీ ప్రక్కన గల స్థలములో హై స్కూల్ నిర్మించి ఈ యొక్క ప్రాంత ప్రజలకు ఇబ్బందులను తీర్చవలసిందిగా కోరుచున్నాను.

242/242- 15వ డివిజన్ లోని కొల్లిపర వారి వీధి మరియు నిమ్మల వారి వీధి నుండి ఆళ్ళ చెల్లారావు వీధి వరకు గల వివిధ రోడ్డులకు అప్రోచ్ లు సరిగా లేకపోవటం వలన మెయిన్ రోడ్డు యనమలకుదురు రోడ్డుపై వచ్చు వాహనాలు వలన రోడ్డులో ప్రతిరోజు ప్రమాదాలు జరుగుచున్నవి. కావున నిర్మల కృష్ణా రోడ్డు నుండి ఆళ్ళ చెల్లారావు వీధి వరకు అప్రోచ్ లు వేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

243/243- 23వ డివిజన్ గవర్నర్ పేటలో ప్రధాన వాణిజ్య కూడలి VMC NTR కాంప్లెక్స్ పై అంతస్తులలో 1st floor, 2nd floor లలో 2019 నుండి షాప్స్ చాలా వరకు ఖాళీగా ఉన్నవి. కార్పోరేషన్ కి చాలా నష్టం కలుగుచున్నది. గుడ్ విల్ మరియు రెంట్స్ ఎక్కువగా నిర్ణయించటం వలన ఎవ్వరూ ఓపెన్ ఆక్షన్ కి రావడం లేదు. కావున గుడ్ విల్ మరియు రెంట్స్ తగ్గించిన యెడల షాప్స్ తీసుకుంటారు. కాబట్టి రెంట్ మరియు గుడ్ విల్ తగ్గించి టెండర్ పిలువవలసినదిగా కోరుచున్నాను. VMC కి నష్టం రాకుండా చూడవలసినదిగా కోరుచున్నాను.

244/244- 23వ డివిజన్ నందు ప్రజలు అనారోగ్యముతో బాధ పడుచున్నప్పుడు డివిజన్ నుండి ప్రభుత్వ హాస్పటల్ కి వెళ్ళటానికి చాలా దూరంగా ఉన్నందున ప్రజలు ఆక్కడికి వెళ్లి వైద్యం చేయించుకోవటానికి చాలా ఇబ్బందులు పడుచున్నారు. తీవ్ర అనారోగ్యముతో బాధ పడే వారికి ఇది ప్రమాదకరం కాబట్టి 23వ డివిజన్ నందు గల CVR ప్రాంగణములో ఒక ఆరోగ్య కేంద్రాన్ని మరియు అంగన్ వాడీ కేంద్రమును ప్రజల కొరకు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను. నా డివిజన్ లో 93, 97, 98 మూడు సచివాలయాలు కలవు. కావున ఈ మూడింటికీ కలిపి ఒక ఆరోగ్య కేంద్రం మరియు అంగన్ వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ VNDSS మూర్తి (శర్వాణి మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

245/245- నగరపాలక సంస్థలో కౌన్సిల్ సభ్యులు కార్పోరేటర్లుగా పేరు మార్చి వ్యవహరించేలా చట్టం రూపొందించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

246/246- 45వ డివిజన్ రోటరీ నగర్ లోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహమును కళ్యాణమండపంగా మార్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

247/247- 45వ డివిజన్ సితార సెంటర్ నుండి RTC డిపో వరకు రోడ్డు ప్రక్క చిల్డ్రన్ పార్కు, పెద్దలకు, మహిళలకు, వాకింగ్ ట్రాక్ మరియు వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

248/248- 45వ డివిజన్ సొరంగం దగ్గర కొండబడి దగ్గర రమణా బడ్డి, గౌరు రాజు వీధి లోని మట్టి తొలగింపు, రిటైనింగ్ వాల్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

249/249- 45వ డివిజన్ స్వయం ఉపాధి నిమిత్తము మహిళలకు కుట్టు మిషన్ తరగతులను, అంగన్ వాడీ కేంద్రం, డ్వాక్రా మహిళలు మీటింగ్ పెట్టుకొనుటకు జోజి నగర్ లో కమ్యూనిటీ హాల్ ని ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

250/250- 45వ డివిజన్ కటేళా సెంటర్, చనుమోలు వెంకట రావు ఫ్లై-ఓవర్ దగ్గర గల రామాలయం వీధి డ్రైనేజీ కాలువలు మరమ్మత్తులు చేయుట. కాలువ కల్వర్టు, CC రోడ్డు నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

251/251- 45వ డివిజన్ లోని కొండ ప్రాంతములో గల డ్రైన్లు, మెట్లు మరియు తుప్పు పట్టిన వాటర్ పైపులను తొలగించి కొత్త పైపులు ఏర్పాటు, మెట్లు నిర్మాణము చేయవలెను. చిన్న (కచ్చా) డ్రైన్లను ఫ్లై-ఓవర్ దగ్గర మెయిన్ డ్రైన్ లోనికి కలుపవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**కుమారి కేశినేని శ్వేతా చౌదరి, 11వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

252/252- 11 వ డివిజన్ కు చెందిన పారిశుద్ధ్య కార్మికులకు ఎటువంటి కార్యాలయము లేదు. కావున 11వ డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య కార్మికులకు కార్యాలయాన్ని కేటాయించవలసినదిగా కోరుచున్నాను.

253/253- 11వ డివిజన్ లోని P&T కాలనీ-3 ప్రాంతం అంతా చిన్నపాటి వర్షానికి కూడా నీట మునిగి వర్షపు నీరు యిళ్ళలోనికి చేరుచున్నది. ఈ సమస్యలను పరిష్కరించవలసినదిగా కోరుతున్నాము.

254/254- 11వ డివిజన్ కరణం గారి బజారు మొదటి అడ్డ రోడ్ (ఎడమ చేతి వైపు) పాత అండర్ గ్రౌండ్ డ్రైనేజి పాడవడం, రోడ్ మొత్తం పల్లం అవడం వలన తరచూ డ్రైనేజీ పొంగి మురికి నీరు రోడ్ మీద నిలబడి పోతున్నది. ఈ సమస్యకు పరిష్కారంగా డ్రైనేజి పైపులను మార్చి మరియు రోడ్ ఎత్తును పెంచి నిర్మించవలసిందిగా కోరుతున్నాను.

255/255- 11వ డివిజన్ భాగయ్య బజారు మొదటి అడ్డ రోడ్ (ఎడమ చేతి వైపు) మాన్ హోల్స్ లేకపోవుట వలన డ్రైనేజి పొంగిపోర్లు చున్నది. ఈ సమస్యకు పరిష్కారంగా రెండు మాన్ హోల్స్ నిర్మించవలసినదిగా కోరుతున్నాను.

256/256- 11వ డివిజన్ వివేకానంద కాలనీ తంగెళ్లమూరి వారి వీధి, యలమంచిలి కుటుంబయ్య పార్క్ ప్రక్క వున్న ఖాళీ స్థలములో మల్టీ పర్పస్ లైబ్రరీ నిర్మించవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ, 63వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

257/257- 63వ డివిజన్ లోని రాధా నగర్, EWS, LIG-1 & 2 పార్కులు ఎటువంటి అభివృద్ధికి నోచుకోక గేదెలు, పెంట పోగులు వుండటం వలన స్థానికులు చాలా యిబ్బంది పడుచున్నారు. కావున, సదరు పార్కులకు ఫెన్సింగ్ వేసి మహిళలు, యువకులకు, వృద్ధులకు, విద్యార్థులకు ఉపయోగపడేలా వాకింగ్ ట్రాక్, ఆట వస్తువులు, గ్రీనరీ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదన చేయుచున్నాను.

258/258- 63వ డివిజన్ లో వున్న ఆరు సచివాలయములలో కొన్ని చోట్ల వాలంటీర్లు మాని వేసినారు. వారి స్థానములో ఎవరినీ నియమించక పోవడం వలన ప్రజలు సరియైన సమాచారము లేక పనులు మానుకొని యిబ్బంది పడుచున్నారు. కావున వాలంటీర్ లను భర్తీ చేయవలసిందిగా ప్రతిపాదన చేయుచున్నాను.

అంతే గాక 276 సచివాలయములలో Wi-fi సౌకర్యం లేనందున సచివాలయ సిబ్బంది చాలా యిబ్బంది పడుచున్నారు. కావున Wi-fi సౌకర్యం ఏర్పాటు చేయవలసిందిగా కోరుచున్నాను.

259/259- 63వ డివిజన్ లోని చాలా ప్రాంతాలలో డివైడర్లు లేనందు వలన యువకులు బైకులు అతి వేగంగా నడిపి యాక్సిడెంట్స్ చేయడం కాక, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కావున ముఖ్య కూడళ్ళలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయవలసిందిగా ప్రతిపాదన చేయుచున్నాను.

260/260- 63వ డివిజన్ లో నీటి ఎద్దడి ఎక్కువ ఉన్నందున ఈ వేసవి కాలంలో అది మరింత ఇబ్బంది కాగలదు. కావున కొత్తగా బోర్లు వేయించవలసినదిగా కోరుచున్నాను. బోర్లు వేయడం వలన సమస్య పరిష్కారం కాగలదని ప్రతిపాదన చేయుచున్నాను.

261/261- 63వ డివిజన్ రాజీవ్ నగర్ కరకట్ట మీద L&T వాళ్ళు కట్టినటువంటి అవుట్ ఫాల్ డ్రైన్ కూలిపోయినందున చిన్న కాలువలోని నీటి పారుదల ఆగిపోయినది. కావున వడ్డెర కాలనీ నుంచి సాయిబాబా గుడి వరకు అవుట్ ఫాల్ డ్రైన్ నిర్మించవలసినడిగా ప్రతిపాదన చేయుచున్నాను. అలాగే అక్కడ 2 కల్వర్టుల నిర్మాణము చేయుట వలన సుందరయ్య నగర్, రాధానగర్, రాజీవ్ నగర్ నుంచి వచ్చు మురుగు నీటికి పరిష్కారం కాగలదని ప్రతిపాదన చేయుచున్నాను.

262/262- 63వ డివిజన్ సుందరయ్య నగర్, రాధానగర్ మరియు కొత్త రాజీవ్ నగర్ ప్రాంతాలలో సైడు కాలువలు పూర్తిగా విరిగి పోయినందున కాలువలు పూడి పోయి మురుగునీరు పారుదల లేక దోమలతో మరియు తీవ్ర దుర్వాసనతో ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున, విరిగిపోయిన సిమెంట్ కాలువల స్థానములో కొత్త కాలువలు లేదా మరమ్మత్తులు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

263/263- 63వ డివిజన్ లో శానిటరీ సిబ్బంది చాలనందున కాలువలు తీయుట, చెత్త సేకరించుట కేవలం వారానికి ఒక్కసారి మాత్రమే చేయుట వలన కాలువలో చెత్త పెరుకుపోవుచున్నది. సదరు మునిసిపాలిటీ రూల్ ప్రకారం 375 ఇళ్ళు ఒక మైక్రో పాయింట్ ఐనప్పటికీ ఇంటి ఇంటికీ
LIG, MIG, ఉడా కాలనీలో గ్యాప్ ఎక్కువగా ఉన్నందున శానిటేషన్ సిబ్బందిని పెంచవలసినదిగా ప్రతిపాదన చేయుచున్నాను.

264/264- 63వ డివిజన్ లో కొత్తగా నివాసం ఏర్పాటు చేసుకుంటున్న LIG, MIG, EWS కాలనీలో వీధి లైట్స్ ఏర్పాటు చేయవలసినడిగా ప్రతిపాదన చేయుచున్నాను. అలాగే పాత వీధి లైట్ల స్తంభాలపై ప్రైవేటు వ్యాపారాల ప్రకటనలు వ్రాయడం వలన ఆ స్తంభాలపై ఉన్న స్తంభం నెంబర్లు పూర్తిగా పోయినందున వీధి లైట్స్ పోయినప్పుడు కంప్లైంట్ చేయుటకు వీలు కానందున ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున సంబంధిత యజమానులపై చర్యలు తీసుకొని పోల్ నెంబర్లను తిరిగి వ్రాయించవలసినదిగా ప్రతిపాదన చేయుచున్నాను.

265/265 - ఒకప్పుడు కార్పోరేషన్ వారు ఇంటి యజమానికి ఇచ్చిన సేల్ డీడ్ లో కొన్ని సర్వే నెంబర్లు రోడ్డులో పోయినందున వాటి సవరణ రిజిస్ట్రేషన్ కై మరియు కొన్ని చోట్ల పేర్లలో మరియు హద్దులలో పొరపాట్లు ఉన్నందున సవరణ రిజిస్ట్రేషన్ చేయుటకై టౌన్ ప్లానింగ్ విభాగంలో అప్లై చేయగా నెలల తరబడి పేద, మధ్య తరగతి ప్రజలు వారి ఉపాధి మానుకొని ఆఫీసు చుట్టూ తిరగటం కాకుండా ఆర్ధికంగా చాలా ఇబ్బంది పడుతున్నారు. దీనిని ఆసరాగా తీసుకుని కొంతమంది ప్రైవేటు వ్యక్తులు, దళారులు బాధితుల వద్ద వేలకు వేలు పని చేయిస్తామని వసూలు చేయిస్తున్నారు. కావున, గతంలో సింగ్ నగర్ లో ఇలాంటి సమస్య ఎదురైనప్పుడు G.O. ఇచ్చినట్లుగా కమీషనరు గారు కూడా ఒక G.O. ఇచ్చి శాశ్వత పరిష్కారం చేయు ప్రార్ధన.

సెక్రటరీ I/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

అందరు వార్డు మెంబర్లకు
మరియు ఎక్స్-అఫీషియో మెంబర్లకు,
గౌరవ మేయరు గారికి,
డిప్యూటీ మేయరు గారికి.

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనరు, ఐలా, జవహర్ ఆటోనగర్ గేటు వద్ద, పటమట, విజయవాడ వారికి.
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**Council Supplementary Agenda – U/s.88(J) April-2021**

**విజయవాడ నగపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని  సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు**

***

266/266- The Government have approved guidelines for 15th Finance Commission Grants to the urban local bodies for award the period of 2020-21. The 15th Finance Commission has divided the urban local bodies (ULBs) into two Categories i.e., (i) Million plus cities (Visakhapatnam & Vijayawada) and (ii) Non Million plus cities and towns (all other cities and towns with less than one million populations).

The 15th Finance Commission has recommended utilization of the grants released for the year 2020-21 for Air Quality Improvement and Solid Waste Management and Sanitation in Million Plus Cities and for local specific needs in Non Million plus cities. From the total grant, 1% to be earmarked for IEC activities and 1% for capacity building/preparation charges for Detailed Projects Reports (DPRs).

Accordingly, one of the Million-Plus cities, Vijayawada will be getting a total amount of Rs.62.00 Crores in two equal instalments for Ambient Air Quality Improvement and Rs.62.00 Crores in two equal instalments for conservation, supply and management of water and efficient Solid waste management.

Further the Government vide reference 2nd citied has already released 50% (1st instalment) amount of Rs.31.00 Crores for Ambient Air Quality Improvement and 50% (1st instalment) amount of Rs.31.00 Crores for Water and Solid Waste Management.

It is submit that Central Pollution Control Board (CPCB) under the Ministry of MoEF&CC is the apex body to monitor the allocation, implementation, issue of guidelines as per the various parameters for the country and respective State PCBs are the State Level Authority to monitor the 15th Finance commission grants in respect of Ambient Air Quality Monitoring (AAQM) in the State. The Chairman of CPCB, Govt. of India, New Delhi has convened virtual meeting on 09-03-2021 with all State Pollution Control Boards and Corporations across the Country to monitor the status of implementation for accessing funds of 15th Finance Commission 2nd instalment of FY:2020-2021 and requested all State Governments to submit the sanctions of 1st instalment as per the guidelines released by them along with other parameters by 18-03-2021 to take further action by them to release the balance 50% amount (2nd Instalment) for the FY 2020-2021 towards Air Quality Improvement by this financial year end.

Basing on the above directions of the Govt. of India, the State Nodal Agency APPCB vide reference 4th cited, has convened ‘Air quality Monitoring Committee’ (AQMC) meeting on 15-03-2021 at APPCB Head Office, Vijayawada with various stakeholders like Industries, Police, two Municipal Corporations and NREDCAP to finalise the sanctions basing on City Micro Level Action Plans.

In the review meeting held on 15-03-2021, at APPCB Head office Vijayawada, the following allocations was decided among the Stakeholders vide reference 5th cited for the Million Plus City of Vijayawada.

| **Million Plus City - Funds Breakup Statement** | | | | | | |
|---|---|---|---|---|---|---|
| **Sl. No** | **Stakeholder** | **Action point** | **Code number (as per robust format)** | **1st Instalment share (released) (Rs. in crores) 2020-21** | **2nd Instalment share – To be released based on the city Performance in improvement of air quality (Rs. in crores) 2020-21** | **Total (Rs. In Crores)** |
| 1 | **Vijayawada** | | | | | |
| 1 | APPCB | Procurement of 2nos. of CAAQM Stations | CB 1.1 | 2.00 | - | 2.00 |
| | | Procurement of 1 CAAQM Station (50% amount) | | 0.50 | - | 0.50 |
| | | Mobile CAAQMS | | 2.35 | - | 2.35 |
| | | Source Apportionment Study (balance amount) | CB 3.1 & CB 3.3 | 0.26 | - | 0.26 |
| | | Infrastructure facilities for Zonal Lab New Building | - | - | 3.00 | 3.00 |
| 2 | NREDCAP | Electric mobility-retrofitting of three wheelers-100 no.s | VE 6.7 | 4.50 | - | 4.50 |
| 3 | Police – Traffic & Road Safety | Installation of functional traffic signals at all major inter sections | VE 7.1 | 1.00 | 1.00 | 2.00 |
| | | Launch of public awareness campaigns | VE 8 | 0.50 | 0.50 | 1.00 |
| | | Enforcement of law against visibly polluting vehicles | VE 11.3 | 1.00 | 1.00 | 2.00 |
| 4 | MA & UD | As per the approved city action plan | - | **18.89** | **25.50** | 44.39 |
| | | | **Total** | **31.00** | **31.00** | **62.00** |

Accordingly, as per the instructions vide GO 1st cited; the following works are identified by the Technical Working Committee of VMC constituted as per guidelines for Annual Development Plan for the year 2020-21 under 15th Finance Grants for 1st instalment of "Air Quality Improvement".

| • **Draft proposals (ADP) for 15th Finance Commission Grant – Million Plus Cities – 1st Instalment "Grant towards Ambient Air Quality Improvement at Vijayawada"** | | | | |
|---|---|---|---|---|
| **S. No** | **Name of the Work** | **Estimate Amount (Rs in Crores)** | **Code No. as per format** | **Executing Agency** |
| 1 | Installation & Commissioning of CAAQM Station -1 No. | 1.00 | CB 1.1 | **APPCB** |
| 2 | Source Apportionment Study | 0.26 | CB 3.1 & CB 3.3 | |

| | | | | |
|---|---|---|---|---|
| | **Sub Total** | **1.26** | | |
| 3 | Steps for promoting battery operated vehicles like e-Rickshaw/e-Cart (Electrical mobility with battery charging cum swapping stations for 3-Wheelers at 3 locations) | 1.20 | VE 6.7 | **NREDCAP** |
| | **Sub Total** | **1.20** | | |
| 4 | Procurement of Air Quality Monitoring System (IMB) with Sensors – 15 no. | 5.00 | CB 1.1 | **MA & UD (VMC)** |
| 5 | Providing Water Fountain at major traffic intersections - Sitara Junction, BRTS Road, Varadhi, HT line Road. | 1.22 | RD 1.9 | |
| 6 | Procurement of Mechanical sweepers to remove road dust/silt regularly – 3 no. | 1.50 | RD 1.6 | |
| 7 | Providing end-to-end paving to KT Road, CK Reddy Road, Mahanadu Road | 9.00 | RD 1.7 | |
| 8 | Immediate lifting of solid waste generated from desilting and cleaning of municipal drains for its disposal (Procurement of Open Drain Desilting Machine (Nalaman) - 4no. | 1.20 | RD 1.1 | |
| 9 | Creation of green buffers along the traffic corridors and their maintenance<br>Canal Greenery of Ryves Canal near BRTS road, Eluru Canal – Govt. press to Madhura nagar Fly over; Eluru locks to Meesala Rajeswararao Bridge, Devi Nagar Budameru Bridge to Madhura nagar.<br>Bandar Canal – At Krishna Lanka Police station, YV Rao Hospital DP station to Venkateswara Temple | 10.00 | RD 2.2 | |
| | **Sub Total** | **27.92** | | |
| 10 | Capacity Building-Training & skill development (1%) | 0.31 | CB 3.3 & CB 4.1 | **Police Dept/ MA&UD** |
| 11 | Public Outreach: Launch of public awareness campaigns (1%) for air pollution control, etc. | 0.31 | VE 8, PO 1.2, PO 1.4 | |
| | **Total** | **31.00** | | |

The administrative sanction is to be submitted to CPCB by 18-03-2021 for release of balance 50% amount (2$^{nd}$instalment). Hence, the above works are proposed under 1$^{st}$ instalment grant of 15$^{th}$ finance commission grant earmarked for ‘Air quality Improvement’ for Rs.31.00 Crores.

In view of the above, and urgency to submit the above proposals to the Commissioner & Director of Municipal Administration to avoid lapse of funds of 2$^{nd}$ instalment on Air Quality Improvement, it is proposed to place above draft proposals i.e., Annual Development Plan (ADP) for Rs.31.00 Crores before the Hon’ble Mayor, Vijayawada Municipal Corporation, requesting in anticipation of approval of the Council and subsequently to place before the Council for ratification, so as to submit the same to the Commissioner & Director of Municipal Administration for according Administrative Sanction and also for recommending release of 2$^{nd}$ instalment Grant earmarked for Air Quality Improvement under 15$^{th}$ Finance Commission Grant by Government of India through CPCB.

(Rc. CE-101682/2021)

267/267- విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో ఉన్న డా.కె.యల్.రావు హెడ్ వాటర్ వర్క్స్ మరియు 10 MGD ప్లాంట్ రామలింగేశ్వర నగర్ మరియు 46 MGD ప్లాంట్ గంగిరెద్దుల దిబ్బ గుణదల మరియు సీవేజి ట్రీట్ మెంట్ ప్లాంట్ (సింగ్ నగర్ మరియు రామలింగేశ్వర నగర్) మరియు స్విమ్మింగ్ పూల్స్ (గాంధీనగర్, కె.యల్.రావు నగర్ మరియు గురునానక్ కాలనీ) నిర్వహణకు లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ ప్రతి నిత్యము అవసరమై యున్నది. ఒక సంవత్సర కాల నిర్వహణకు షుమారు 350 మెట్రిక్ టన్నుల లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ అవసరమై యున్నది.

సదరు ఒక సంవత్సర కాలమునకు లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ సరఫరా మరియు క్లోరిన్ సిలిండర్లు నిర్వహణ ఛార్జీల నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.65,28,000/-లు అవసరమై యున్నది.

కావున నగరపాలక సంస్థ నందు గల హెడ్ వాటర్ వర్క్స్ నకు ఒక సంవత్సర కాలమునకు అవసరమై యున్న 350 మెట్రిక్ టన్నుల లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ మరియు క్లోరిన్ సిలిండర్లు నిర్వహణ ఛార్జీల నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.65,28,000/-లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు ఈ పని ఖర్చు 2020-21 జనరల్ బడ్జెట్ నందు చేపట్టుటకు కౌన్సిల్ వారిని కోరుతూ వ్రాయబడిన ఆఫీస్ సూచన చదవడమైనది. మరియు కౌన్సిల్ వారి ఆమోదమునకు లోబడి టెండర్లు పిలుచుటకు తీసుకున్న చర్య రాటిపై చేయవలసినదిగా కోరడమైనది.

(Rc.E6-103657/2021)

268/268- స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ ద్వారా స్వీపింగ్ మెషీన్లు వాహనాలను విజయవాడ నగరపాలక సంస్థ కు కేటాయించి సరఫరా చేశారు. స్వీపింగ్ యంత్రాలను ఉపయోగించి ప్రధాన రహదారులు మరియు చుట్టుపక్కల రహదారులను శుభ్రపరుచుట జరుగుచున్నది.స్వీపింగ్ మెషీన్ వాహనాల ఆపరేషన్ &నిర్వహణ కొరకు టెండర్లు పిలవడం జరిగినది మరియు కేటాయించిన పనుల యొక్క కాంట్రాక్ట్ కాలం ముగుసినది.నగరపాలక సంస్థ లోని సర్కిల్ - I, II & III ప్రాంతాలలో మరియు బందర్ రోడ్ మరియు ఎలురు రోడ్లలో శుభ్రమైన, చక్కని రహదారులను నిర్వహించడం కొరకు స్వీపింగ్ మెషీన్లు వాహనములు అవసరమున్నందున అధికారులు స్వీపింగ్ మెషీన్ వాహనాల ఆపరేషన్ &నిర్వహణ కొరకు టెండర్లు పిలుచుటకు ఆదేశాలు ఇచ్చిన్నారు.

ఇందు మూలముగా అధికారుల ఆదేశాల మేరకు తదుపరి నిర్వహణ కోసం 4 నెలలు కాలానికిస్వీపింగ్ మెషీన్ వాహనాల ఆపరేషన్ &నిర్వహణ కొరకు స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ కుదుర్చుకున్న ఒప్పందంలో ఉన్న రేటు ఆధారంగా మరియు నిర్వహణాదారుల కోడ్ చేయబడిన రేటు ఆధారంగా అంచనా ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| క్రమ సంఖ్య | పని వివరములు | అంచనామొత్తము |
|---|---|---|
| 1 | డీజిల్, డ్రైవర్ కమ్ ఆపరేటర్, విడిభాగాలు మరియు వినియోగ వస్తువులు (కందెనలు, బ్రష్లు మరియు ధూళి వడపోతలు మొదలైనవి) సహా హాప్పర్ 1 క్యూబిక్ సామర్థ్యం కలిగిన హెవీ డ్యూటీ కాంపాక్ట్ మినీ రోడ్ స్వీపింగ్ మెషీన్ యొక్క ఆపరేషన్ & నిర్వహణ (ఇటలీకి చెందిన డ్యూలేవో కంపెనీ).<br><br>ఎ) స్వీపింగ్ చేయవలసిన గంటలు: (ప్రతి షిఫ్ట్ = 9 గంటలు అంటే 8 పని గంటలు మరియు 1 గంట విరామం).<br><br>బి) డిపార్ట్‌మెంటల్ అధికారుల ఆదేశాల మేరకు అత్యవసర పరిస్థితుల దృష్ట్యా స్వీపింగ్ మెషీన్ ఎప్పుడైనా 8 గంటల షిఫ్ట్ కంటే ఎక్కువ సమయము స్వీపింగ్ చేయ్యవలెను.<br><br>సి) అవసరమైతే యంత్రం 8 గంటలు మరియు సెలవులు కూడా పని చేయాలి.<br><br>d) పని గంటల ప్రాతిపదికన మాత్రమే చెల్లింపు ఇవ్వబడుతుంది.<br><br>ఇ) ప్రతి 15 రోజులకు క్రమం తప్పనిసరిగా బ్రష్‌ల మార్చవలెను.<br><br>6 వాహనాలు x 8గంటలురోజుకు x 120 రోజులు x రూ.730/- లుఒకగంటకు = రూ.42,04,800/- | 42,04,800.00 |
| 2 | డీజిల్, డ్రైవర్ కమ్ ఆపరేటర్, విడిభాగాలు మరియు వినియోగ వస్తువులు (డీజిల్, కందెనలు, ఛానల్ బ్రష్‌లు, సెంటర్ బ్రష్‌లు, రబ్బరు ఫ్లాప్‌లు, సీల్ కిట్లు, డస్ట్ ఫిల్టర్లు, హైడ్రాలిక్ మోటార్లు & ఇంజిన్ మెయిన్ట్) సహా రైడ్-ఆన్ టైప్ రోడ్ స్వీపింగ్ యంత్రాల ఆపరేషన్ & నిర్వహణ. ప్రతి 15 రోజులకు క్రమం తప్పకుండా బ్రష్‌ల మార్చవలెను.<br><br>సంబంధిత అధికారులు నిర్దేశించిన విధంగా స్వీపింగ్ మెషిన్ ద్వారా ధూళి / చెత్త సేకరణను నగరపాలక సంస్థ పరిధిలో నిర్దేశించిన పాయింట్‌లో పారవేయవలెను.<br><br>2 వాహనాలు x 8గంటలురోజుకు x 120 రోజులు x రూ.740/- లుఒకగంటకు = రూ.14,20,800/-<br><br>షిఫ్ట్ టైమింగ్స్: రోజుకు 8 గంటలు ఒక షిఫ్ట్ | **14,20,800.00** |
| | **మొత్తము** | **56,25,600.00** |
| | **Or say** | **56,26,000.00** |

కావున విజయవాడ నగరపాలక సంస్థలో Circle-I,II & III ప్రాంతాలలో 6నెం.లు రోడ్ స్వీపింగ్ మెషీన్లు (చిన్న) వాహనాలను మరియు 2నెం.లు రైడ్ అన్ టైప్ రోడ్ స్వీపింగ్ మెషీన్లు 4 నెలలకు కాలానికి ఆపరేషన్ మరియు నిర్వహణ కొరకు టెండర్ పిలుచుటకు తయారుచేసిన అంచనా విలువ రూ.56,26,000.00 పరిపాలన ఆమోదము కొరకు మరియు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు గాను అనుమతిని కోరుతూకౌన్సిల్ వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది మరియు కౌన్సిల్ వారిఆమోదమునకు లోబడి టెండర్ లు పిలుచుటకు తీసుకున్న చర్య ర్యాటిఫై చేయవలసినదిగా కోరటమైనది.

(Rc.V1-104541/2021)

269/269- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో మూడు మెటర్నిటీ హోములు కలవు. సదరు హాస్పటల్స్ 1) రాజీవ్ నగర్ 2) కృష్ణలంక మరియు 3) రామరాజ్యనగర్ నందు కలవు. సదరు మెటర్నిటీ హోముల యందు గర్భిణీ డెలివరీలు, వైద్యము మున్నగు సేవలు విజయవాడ నగరపాలక సంస్థ తరపున ఉచితముగా అందించబడును.

రాజీవ్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మరియు కృష్ణలంక కొడాలి పున్నయ్య మెటర్నిటీ సెంటర్ నందు పని చేయుచున్న MBBS డాక్టర్లు తమ కాంట్రాక్టు డాక్టర్ల పోస్టులను విరమించుకొని (రిజైన్) వెళ్ళిపోవుట జరిగినది. సదరు రెండు హాస్పిటల్స్ యందు డాక్టరు పోస్టులు ఖాళీగా ఉన్నవి.

ప్రస్తుతము ఆయుర్వేదిక్ డాక్టర్లను ప్రభుత్వము వారి ఉత్తర్వుల ప్రకారము నెలకు రూ.27,000/-లు వేతనము చెల్లించడము జరుగుచున్నది. సదరు రూ.27,000/-లు వేతనమునకు MBBS డాక్టర్లు ఎవ్వరూ రావటం లేదు కనుక, ప్రిన్సిపల్ సెక్రటరీ హెల్త్ మెడికల్ మరియు ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్టుమెంటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు జారీ చేసిన ఉత్తర్వులు G.O.Ms.No.227, dt.16-03-2018 ప్రకారము నెలకు రూ.53,495/- చొప్పున చెల్లించుటకు కౌన్సిల్ వారి తీర్మానము నెం.80/2020-21, తేది.27-11-2020న ఆమోదించుట జరిగినది.

కావున, ప్రస్తుతము సదరు హాస్పటల్ నందు ఒక పురుష మరియు ఒక స్త్రీ MBBS డాక్టర్లను పత్రిక ప్రకటన ఇచ్చి పరీక్షా మరియు ఇంటర్వ్యూ నిర్వహించి నియమించుటకు కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F1-108905/2020)

270/270- విజయవాడ నగరపాలక సంస్థకు G.O.Ms.No.322 MA, dt.14-06-1994 ద్వారా 3 సర్కిల్స్ లో 3 అసిస్టెంట్ కమీషనర్ పోస్టులు మంజూరు చేయుట జరిగినది.

ప్రస్తుతము, నగరపాలక సంస్థ నందు మంజూరైన 3 అసిస్టెంట్ కమీషనర్ పోస్టులలో ఒకటి ది.30-04-2021 నాటికి పదవీ విరమణ కారణముగా 1 ఖాళీ ఏర్పడును. భవిష్యత్తులో శ్రీమతి ఐ.విజయలక్ష్మి, అసిస్టెంట్ కమీషనర్-2 గారు ది.31-12-2021న మరియు

శ్రీమతి Ch.అనసూయ దేవి, అసిస్టెంట్ కమీషనర్-1 గారు ది.31-03-2022వ తేదీన పదవీ విరమణ చేయుచున్నందున 2 అసిస్టెంట్ కమీషనర్ పోస్టులు ఖాళీగా అగును.

సదరు పోస్టులను ఫీడర్ కేటగిరీ అయిన మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్, అకౌంటెంట్, అడిషనల్ అకౌంటెంట్ మరియు సూపరింటెండెంట్ లుగా పనిచేయుచున్న వారి నుండి భర్తీ చేయవలసి ఉన్నది. సదరు పోస్టులు రూ.35,120 - 87,110 (RPS-2015) పే స్కేల్స్ నందు కలవు.

ది డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారు లేఖ Roc.No.8733/2015/A2-2, తేది:04-09-2015న గల జతపరిచిన డ్రాఫ్ట్ సర్వీసు రూల్సు-2013 ను అమలు చేసి దానిలో ఉన్న అర్హతల ప్రకారము ప్యానల్ తయారు చేయవలసినదిగా అదేశించియున్నారు. ఆ విధముగా తయారు చేసి కౌన్సిల్ వారిచే ఆమోదించబడిన ప్యానల్ ను ప్రభుత్వము వారికి పంపుట జరుగుచున్నది.

సదరు నిబంధనల ప్రకారము, సదరు అసిస్టెంట్ కమీషనర్ పోస్టులు, మునిసిపల్ కమీషనర్ గ్రేడ్-2 పోస్టులకు సమానమై ఉంది. దీనిని విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఉద్యోగుల నుండి మాత్రమే భర్తీ చేయవలసి ఉన్నది. అదే విధముగా కనీస విద్యార్హతగా ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి బాచిలర్ డిగ్రీ మరియు కనీసము 3 సంవత్సరముల పాటు ఫీడర్ కేటగిరీ అయిన సూపరింటెండెంట్ కేటగిరీ నందు పని చేసి ఉండవలయును. సదరు పోస్టులు సూపరింటెండెంట్ పోస్ట్ కంటే పై కేడర్ అయినందున కౌన్సిల్ వారి ఆమోదము అయిన తర్వాత ప్రభుత్వము వారిచే నియామకము చేయవలసి ఉన్నది.

సదరు ప్రమోషన్ పోస్టులు అయిన అసిస్టెంట్ కమీషనర్ క్యాటగిరి సంఖ్య మూడు (3) మాత్రమే ఉన్నందున SC, ST అడిక్వసి ప్రశ్నసమస్య ఉత్పన్నము కాదు.

కనుక, పై నిబంధన మేరకు సదరు పోస్టులకు ఫీడరు కేటగిరి అయిన మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్, అకౌంటెంట్, అడిషనల్ అకౌంటెంట్ మరియు సూపరింటెండెంట్లుగా పనిచేయుచున్న వారి నుండి, 3 సంవత్సరములు నిండి, గ్రాడుయేషన్ విద్యార్హత కలిగిన ఈ క్రింది ముగ్గురితో కూడిన ప్యానల్ ను తయారుచేయడమైనది.

| Sl. No. | Name of the Superintendents (Sarvasri) | Designation | Present Place of working | Date of Birth | Date of Appointment of as Superintendent | Social Status (Whether SC/ST/ OC/BC | Date of Retirement @60yrs. | Whether graduate or not as on 1.9.2003 | Whether passed L.B.E. Test or not as on 1.9. 2003 | Disciplinary cases pending if any with file Nos. | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1 | D. Venkateswara Rao | Manager | Establishment | 14/03/ 1963 | as Supdt. on 30-08-2014 As Addl. Accountant on 23-09-2020 | OC | 31/03/ 2023 | M.A. | Passed | - | - |

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 2 | B. Srinivasa Rao | Superintendent | UCD Section | 15/04/1965 | 30-08-2014 | BC-D | 30/04/2025 | M.A | Passed | Charges are pending in C&DMA office vide Roc No.R-759715 / 2018 / C1-1, Dt.17-12-2018 | - |
| 3 | K.V. Ramana | Superintendent | Secretary Cell | 01/01/1962 | 15-05-2015 AN | OC | 31/12/2021 | B.Com. | Passed | - | Physically Challenged & due for retirement on 31-12-2021 |

కావున, భవిష్యతులో ఏర్పడబోయే అసిస్టెంట్ కమీషనర్ పోస్టులను కౌన్సిలు వారి ఆమోదముతో ప్రభుత్వము వారిని భర్తీ చేయవలసినదిగా కోరుచున్న ఆఫీసు సూచనను కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.C1- 5788/93, E.No.16507)

271/271- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో మామిడికాయలు, మామిడి పండ్ల క్రయ, విక్రయములు చేయు వారి వద్ద నుండి మ్యాంగో అడ్మినిస్ట్రేటివ్ సెస్ ను వసూలు చేసుకొనుటకుగాను నిర్వహించిన టెండరు-కం-బహిరంగ వేలము నందు హెచ్చు మొత్తము రూ.8,20,000/-లు ఆఫర్ చేసిన శ్రీ బైపిళ్ళ నరేష్ గారిని హెచ్చు బిడ్డరుగా గుర్తించటమైనది. EMD గా చెల్లించిన రూ.2,00,000/-లు పోను మిగిలిన మొత్తము రూ.6,20,000/-లు నగరపాలక సంస్థకు చెల్లించి యున్నందున, విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మ్యాంగో అడ్మినిస్ట్రేటివ్ సెస్ వసూలు చేయు హక్కును శ్రీ బైపిళ్ళ నరేష్, విజయవాడ వారికి ది.31-07-2021 వరకు మంజూరు చేయుచూ ఉత్తర్వులు జారీ చేయటమైనది.

ప్రస్తుతము కౌన్సిల్ మాత్రమే ఏర్పడి, స్థాయీ సంఘము ఏర్పాటుకు కొంత సమయము పట్టే అవకాశము ఉన్నందున, విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మ్యాంగో అడ్మినిస్ట్రేటివ్ సెస్ వసూలు చేయు హక్కును శ్రీ బైపిళ్ళ నరేష్, విజయవాడ వారికి ది.31-07-2021 వరకు మంజూరు చేయబడిన ఉత్తర్వులను రికార్డు కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N5-100217/2015 – E.No.37771)

272/272- ది.19-12-2020న గల స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2020-2021/103ను చదవడమైనది. అందు VBM కాలేజీ వారు చెల్లించుచున్న అద్దెపై అనగా రూ.2,31,612/-లపై 33 1/3% చొప్పున పెంపు రూ.77,196/-లతో కలిపి

రూ.3,08,808/-లు మరియు అమలులో గల GST @ 18% రూ.55,585/-లతో మరొక 3 సంవత్సరములు అనగా ది.01-11-2020 నుండి ది.31-10-2023 వరకు లీజును పొడిగించుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ప్రతిపాదనపై పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు వుంచవలసినదిగా తీర్మానించినారు.

అందుపై, Rule-12 of Regulation of Receipts & Expenditure Rules, 1968 of AP Municipal Corporation Act, 1965 ప్రకారము మరియు G.O.Ms.No.56, MA&UD Department, dt.05-02-2011 ను అనుసరించి లీజు పొడిగింపు నిబంధనలు అనుసరించి తయారు చేయబడిన Calculation Sheet ప్రకారము ఈ క్రింది తెలిపిన వాటిలో ఏది ఎక్కువైతే ఆ మొత్తమును నెలసరి అద్దెగా మరియు అమలులో ఉన్న GST తో కలిపి చెల్లించవలసి యున్నది.

| | |
|---|---|
| ప్రస్తుత మార్కెట్ విలువపై 10%<br>(స్థలము మరియు కట్టడము యొక్క రేట్లు) | 8,92,373/- |
| మునుపటి అద్దెపై 33 1/3% పెంచగా వచ్చిన అద్దె<br>(అనగా రూ.2,31,612/-లపై 33 1/3% చొప్పున పెంపు రూ.77,196/-) | 3,08,808/- |
| సమీపంలో ఉన్న ఆస్తుల అద్దె ఏది ఎక్కువైతే అది | 3,40,865/- |

పై పట్టిక ప్రకారము హెచ్చు మొత్తముగా ఉన్న 10% మార్కెట్ విలువ రూ.8,92,373/- లు + GST 18% గా నిర్ణయించి వారి అంగీకారము తెలుపవలసినదిగా జారీ చేయబడిన నోటీసుపై ది.09-03-2021న గల లేఖ నందు 2009వ సంవత్సరము నుండి ఎటువంటి Deviations లేకుండా ప్రతి మూడు సంవత్సరములకు 33 1/3% చొప్పున అద్దె పెంచుతూ ఇప్పటివరకు లీజు కొనసాగించుట జరుగుతున్నదనియూ మరియు ప్రస్తుతము నెలకు చెల్లించుచున్న అద్దె మొత్తము రూ.2,31,612/- లపై నుండి రూ.8,92,373/-లకు పెంపుదలపై లీజుదారుని అంగీకారము కోరినందున, అంత పెంపుదల చెల్లించుట కష్టమనియూ, ప్రస్తుత కరోనా పరిస్థితులలో విద్యా సంస్థలు హెచ్చు మొత్తము అద్దె చెల్లించుచూ నిర్వహించుట చాలా కష్టముగా ఉన్నందున మరియు గతములో లాగా మునుపటి అద్దెపై 33 1/3% పెంపుదల పై లీజు కొనసాగించవలసినదిగా లేని యెడల విద్యా సంస్థ మూసివేయుట తప్ప వేరే గత్యంతరము లేదని తెలిపియున్నారు.

ప్రస్తుతము కౌన్సిల్ మాత్రమే ఏర్పడి, స్థాయీ సంఘము ఏర్పాటుకు కొంత సమయము పట్టే అవకాశము ఉన్నందున VBM కాలేజీ వారికి నెలసరి అద్దె పెంపు విషయమై కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N5-25410/2002 – E.No.357751)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

273/273- ది.27-01-2021న గల కమీషనరు గారి ఆదేశములను అనుసరించి యిప్పటివరకు 3 సార్లు టెండర్లు పిలిచినప్పటికీ టెండరుదారులు ఎవరూ సదరు టెండర్లు నందు పాల్గొనకపోవుట వలన సదరు విషయమును టెండరు కమిటీ వారి ముందుంచుట జరిగినది. ది.31-01-2021న సాయంత్రము 4.00 గం.లకు ఎస్టేట్ విభాగము నందు ఎస్టేట్ అధికారి వారి కార్యాలయము నందు సమావేశమై ఈ దిగువ తెలిపిన ప్రతిపాదనలను సిఫార్సు చేసియున్నారు.

1) టెండర్లు పిలువబడిన పార్కింగ్ ప్రదేశముల అప్ సెట్ రుసుమును 2016-17 సంవత్సరము యొక్క అప్ సెట్ విలువ పై ప్రస్తుతము పెంచబడిన 33 1/3% కాకుండా 11% పెంచి తిరిగి టెండర్లు పిలుచుటకు.
2) వాహనముల పార్కింగ్ రుసుము ప్రస్తుతము వున్న రేట్లు ప్రతి మూడు గంటలకు సైకిల్ కి రూ.5/-లు, స్కూటర్ కి రూ.10/-లు, కార్ కి రూ.30/-లకు బదులుగా సైకిల్ మరియు స్కూటర్ పార్కింగ్ రుసుములను యదాతధముగా ఉంచుతూ, ప్రస్తుతము కారుకు వున్న మూడు గంటలకు రూ.30/-ల రేటుపై తదుపరి ప్రతి గంటకు రూ.10/-ల చొప్పున లీజుదారుడు వసూలు చేసుకొనుటకు.
3) నగరపాలక సంస్థ పరిధిలో గల మహంతి చేపల మార్కెట్ ను మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ గా అభివృద్ధి పరచుటకుగాను సదరు మార్కెట్ నందు గల రిటైల్ చేపల విక్రయదారులకు తాత్కాలిక ప్రాతిపదికపై గోవిందరాజుల మార్కెట్ నందు పునరావాసము కల్పించుటకుగాను గోవిందరాజుల మార్కెట్ పార్కింగ్ ప్రదేశమును టెండర్ల నుండి మినహాయింపు కొరకు.
4) బి.వి.ఆర్. కాంప్లెక్స్ సెల్లార్ పార్కింగ్ ప్రదేశము, నగరపాలక సంస్థ, సర్కిల్-3 కార్యాలయము నందు వున్నందున అందు గల రెండు సచివాలయములు, ఇంజనీరింగ్ కార్యాలయము, తహసిల్దార్ వారి కార్యాలయము మరియు జోనల్ కమీషనర్ గారి కార్యాలయములు ఉన్నందున సదరు పార్కింగ్ ప్రదేశము నందు అధికారులు మరియు సిబ్బంది వాహనములను పార్కింగ్ చేసుకొనుటకు వీలుగా బి.వి.ఆర్. కాంప్లెక్స్ సెల్లార్ పార్కింగ్ ప్రదేశము టెండర్ల నుండి మినహాయింపు కొరకు.
5) టెండరు కాలపరిమితి ఒక సంవత్సర కాలమునకు మాత్రమే పరిమితము.
6) టెండర్లు పిలిచిన పిదప హెచ్చు పాటదారుడు వారు చెల్లించవలసిన అప్ సెట్ వాల్యూను మొదట మూడు నెలల మొత్తమును డిపాజిట్ గా తదుపరి

చెల్లించవలసిన మొత్తము ప్రతినెల 10వ తారీఖు లోపుగా నగరపాలక సంస్థకు చెల్లించవలెను. లేనిచో, ప్రభుత్వము వారు నిర్ణయించిన వడ్డీ రేట్లు అమలుపరచబడును. తదుపరి నెల చెల్లింపు చేయని యెడల వసూలు చేయు హక్కును నిలుపుదల చేయబడును.

టెండరు కమిటీ వారు సూచించిన సూచనలను స్థాయీ సంఘము వారి అనుమతికి పంపగా ది.16-02-2021న స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున సదరు తీర్మానము ఆమోదము కాబడి యుండలేదు. మరియు ప్రస్తుతము కౌన్సిల్ మాత్రమే ఏర్పడి, స్థాయి సంఘము ఏర్పాటుకు కొంత సమయము పట్టే అవకాశము వున్నందున మరియు పార్కింగ్ ఫీజు వసూలు చేయుచున్న నగరపాలక సంస్థ నందలి Class-IV సిబ్బంది సుమారు 30 మంది సర్వీస్ లు వారి వారి సెక్షన్ల యందు అవసరమైయున్నందున సదరు పార్కింగ్ టెండర్ల అంశము కౌన్సిల్ వారి ముందు ఉంచుట జరిగినది.

కావున, టెండరు కమిటీ వారు సూచించిన సూచనలను పరిగణనలోనికి తీసుకొని పార్కింగ్ ప్రదేశములకు టెండర్లు పిలుచు విషయమై కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N2-117003/2020)

274/274- విజయవాడ నగరపాలక సంస్థ డా.కె.యల్. రావు హెడ్ వాటర్ వర్క్స్ 10 యం.జి.డి ప్లాంట్, రామలింగేశ్వర నగర్ వాటర్ వర్క్స్, మరియు సర్కిల్-1, సర్కిల్-2 మరియు సర్కిల్-3 పరిధిలోని 56 రిజర్వాయర్లు మరియు బూస్టర్ పంప్ సెట్లు దగ్గర SCADA సిస్టం M/s. ఎప్ట్రానిక్స్ సిస్టం (ప్రైవేటు) లిమిటెడ్, విజయవాడ వారిచే నిర్వహించుట జరుగుచున్నది. వారి నిర్వహణ సంవత్సర కాలపరిమితి ది.01.11.2019 నుండి 31-10-2020తో ముగిసియున్నది. కావున సదరు SCADA సిస్టం నిర్వహణను కొనసాగించవలసిన ఆవశ్యకత వున్నది.

సదరు మంచి నీటి సరఫరాలో వాటరు SCADA సిస్టం మన రాష్ట్రము లోనే మొదటగా విజయవాడ నగరపాలక సంస్థలో ఏర్పాటు చేసి విజయవంతముగా 2010 సంవత్సరము నుండి వాటర్ SCADA సిస్టం కొనసాగుచున్నది. ఈ పద్ధతి వలన హెడ్ వాటర్ వర్క్ లోని కంట్రోల్ రూమ్ నుండి ఆన్ లైన్ ద్వారా హెడ్ వాటర్ వర్క్స్ నందు గల నాలుగు ప్లాంట్స్ (5 యం.జి.డి., 8 యం.జి.డి 11 యం.జి.డి., మరియు 16 యం.జి.డి.,.) మరియు 10 యం.జి.డి. ప్లాంటు రామలింగేశ్వర నగర్ మరియు 56 రిజర్వాయర్లు మరియు బూస్టర్ పంప్ సెట్స్ దగ్గర మరియు సర్కిల్-1, సర్కిల్-2 మరియు సర్కిల్-3 రిజర్వాయర్లునకు సంబంధించిన మంచినీటి సరఫరాను పర్యవేక్షించుటకు, మంచి నీరు వృధాను నివారించుటకు వీలుకలుగుచున్నది. విపత్తు సమయములో మంచినీటి సరఫరా నిర్వహణకు ఈ పద్ధతి చాలా ఉపయోగపడుచున్నది. కావున వాటర్ SCADA సిస్టం నిర్వహణను కొనసాగించవలసిన ఆవస్యకత వున్నది.

సదరు SCADA సిస్టం ను 12 నెలల కాలమునకు అనగా 01.05.2021 నుండి 30.04.2022 వరకు నిర్వహించుటకు నిర్వహణ ఛార్జీల నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.57,23,000/- లకు పరిపాలన మంజూరు కొరకు మరియు ఈ పని ఖర్చును 2021-2022 బడ్జెట్ వాటర్ సప్లై నిర్వహణ నిమిత్తము కేటాయించిన జనరల్ ఫండ్ నుండి చేపట్టుటకు వ్రాసిన ప్రియాంబులను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వుంచడమైనది.

(ఆర్.సి.ఇ6- 121401/2020)

275/275- విజయవాడ నగరపాలక సంస్థ హెడ్ వాటర్ వర్క్స్ నందు ప్రస్తుతం 5 నెం. ఫిల్టరేషన్ ప్లాంట్స్ వున్నవి. అవి 5 యం.జి.డి., 8 యం.జి.డి., 11 యం.జి.డి., 16 యం.జి.డి. మరియు నూతన 5 యం.జి.డి. ప్లాంట్స్, రోజువారీ ఫిల్టరేషన్ ప్రాసెస్ లో ఫిల్టర్ బెడ్స్ ను శుభ్రపరుచుట వలన ఫిల్టర్ అయిన వాటర్ ను అన్ని ఫిల్టరేషన్ ప్లాంట్స్ కు డిశ్చార్జ్ చేసే సామర్ధ్యం పెరుగుతున్నది, అన్ని ఫిల్టరేషన్ ప్లాంట్స్ లోని క్లారిఫైయర్స్ లో వున్నా స్లడ్జ్ తొలగించండానికి తరుచుగా క్లారిఫైయర్ స్లడ్జ్ వాల్వ్ ను ఓపెన్ చేయవలసి వున్నది మరియు వారానికి ఒక్కసారి అన్ని ఫిల్టరేషన్ ప్లాంట్స్ ను క్లీన్ చేయవలసి వున్నది.

అన్ని ప్లాంట్స్ లోని ఫిల్టర్ బెడ్స్ ను శుభ్రపరుచుట వలన, ఫిల్టరేషన్ ప్లాంట్స్ ను క్లీన్ చేయుట వలన మరియు క్లారిఫైయర్స్ లో వున్న స్లడ్జ్ తొలగించుట వలన ఇవి అన్ని కలిసి ప్రతి ప్లాంటు అవుట్ లేట్ చానెల్స్ ద్వారా కృష్ణానది లోకి వదలవలసి వస్తుంది. దీని వలన అన్ని ప్లాంట్స్ లోకి రా వాటర్ ను తీసుకొనే క్రమములో క్లీన్ చేసిన వాటర్ కూడా కలవటం వలన నీటిలోని టర్బిడిటి ఎక్కువగా వస్తునది. దీని వలన క్లియర్ వాటర్ ను పంపించే ఫిల్టర్ బెడ్స్ సామర్ధ్యం తగ్గుతుంది. ఈ సమస్యను తొలగించుటకు బెడ్ వాషెస్ మరియు స్లడ్జ్ వాటర్ గ్రావిటీ ద్వారా 800 యం.యం. DI పైప్ లైన్ ద్వారా పంపవలసివున్నది. కానీ ప్రస్తుతము వున్న సిపేజ్ వాటర్ సంప్ బెడ్ వాషెస్ మరియు స్లడ్జ్ వాటర్ పంపుటకు దీని సామర్ధ్యం సరిపోదు.

సదరు సమస్యను పరిష్కరించుటకు గాను ప్రస్తుతము వున్న సిపేజ్ వాటర్ సంప్ ప్రక్కన నూతనముగా మరియొక్క సిపేజ్ వాటర్ సంప్ ను కట్టుటకు మరియు 800 యం.యం. DI గ్రావిటి మెయిన్ వేయుటకు & 300 యం.యం. dia పంపింగ్ లైన్ వేయుటకు అగు అంచనాల మొత్తము రూ.1,64,00,000/- SSR–2020-21 ప్రకారము తయారుచేయుట జరిగినది. అంచనాల మొత్తము రూ.1,64,00,000/- పరిపాలన ఆమోదము కొరకు మరియు ఈ మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల 2021-22 నీటి సరఫరా కేపిటల్ నుండి ఖర్చు చేయుటకు గాను కౌన్సిల్ వారి ముందు వుంచటమైంది.

(ఆర్.సి.ఇ6-104791/2021)

276/276- విజయవాడ నగరపాలక సంస్థ నందు ఎలక్ట్రానిక్-వ్యర్ధములు మరియు పూల వ్యర్ధములను సేకరించి, తగిన విధముగా ప్రాసెసింగ్ చేసి మరియు రీసైక్లింగ్ చేయుటకు గాను

ఒక సంవత్సర కాల పరిమితికి RFP పిలుచుట జరిగినది. ఈ ప్రక్రియనంతయు చేయుటకు గాను అవసరమగు స్థలమును నగరపాలక సంస్థ ద్వారా కేటాయించుట జరుగును.

పైన పేర్కొన్న రెండు ప్రాజెక్ట్స్ ను APPCB నియమాలను అనుసరించి ఎటువంటి పర్యావరణ కాలుష్యము లేకుండా చేపట్టుట జరుగును. 2 ప్రాజెక్టుల యొక్క వివరములు ఈ క్రింద విధముగా ఉన్నవి.

**ఎలక్ట్రానిక్-వ్యర్థములు:-** నగర పాలక సంస్థ పరిధిలో గల ఎలక్ట్రానిక్ – మార్కెట్ షాపులు, ప్రభుత్వ కార్యాలయములు, వివిధ సంస్థల నుండి ఈ వ్యర్థములను సేకరించి, తగు రీతిన రీసైక్లింగ్ చేయుటకు ది: 28-10-2020 న Hans India దిన పత్రిక నందు నోటీసు ఇచ్చుట జరిగినది. అందు స్పందనగా 2 సంస్థలు అనగా M/s. Green Waves Environmental Solutions, Vizag మరియు M/s. Global E-waste Management Systems, Goa వారు తమ RFP ని సమర్పించియున్నారు.

ఈ 2 ఏజెన్సీల యొక్క Technical Bid లను విశ్లేషణ చేయగా అందు M/s. Green Waves Environmental Solutions, Vizag వారు price bid తెరుచుటకు అర్హత పొందియున్నారు. ఆ వివరములు ఈ క్రింది విధముగా యున్నవి.

| S.No | Name of the Agency | Amount quoted in Rs. per KG payable to VMC |
|---|---|---|
| 1 | M/s. Green Waves Environmental Solutions, Vizag | 20/- per Kg + any applicable service taxes for E-Waste generation. |

ఈ సంస్థ APPCB సంస్థ లో Empanelled అయి యున్నారు. ఈ సంస్థ ఇచ్చిన Price bid రేటును RFP Evaluation Committee వారు ఆమోదించియున్నారు.

**పూల వ్యర్థములు**:- నగర పాలక సంస్థ పరిధిలో గల పూల వ్యర్థములను సేకరించి రీసైక్లింగ్ చేసి ఉత్పత్తులను తయారుచేయుటకు గాను ది: 28-10-2020 న Hans India దిన పత్రిక నందు నోటీసు ఇచ్చుట జరిగినది. అందు స్పందనగా 2 సంస్థలు అనగా M/s. Green Waves Environmental Solutions, Vizag మరియు M/s. Varenya Enterprises వారు తమ RFP ని సమర్పించియున్నారు.

ఈ 2 ఏజెన్సీల యొక్క Technical Bid లను విశ్లేషణ చేయగా అందు M/s. Green Waves Environmental Solutions, Vizag వారు price bid తెరుచుటకు అర్హత పొందియున్నారు. ఆ వివరములు ఈ క్రింది విధముగా యున్నవి.

| S. No | Name of the firm | Percentage Share of Profit (in %) |
|---|---|---|
| 1 | M/s. Green Waves Environmental Solutions, Vizag | 25 percent of net profit share |

ఈ సంస్థ ఇచ్చిన రేటును RFP Evaluation Committee వారు ఆమోదించియున్నారు.

ఈ 2 ప్రాజెక్ట్స్ ను ఏర్పాటు చేయుటకు గాను అవసరమగు స్థలము 756 (చ.గజాలు) అనగా ఎలక్ట్రానిక్-వ్యర్ధముల నిర్వహణ ప్రాజెక్ట్ అమలు చేయుటకు – 3000 చ. అడుగులు + 750 చ. అడుగులు (25% పచ్చదనము) = 3750 చ. అడుగులు మరియు పూల వ్యర్ధముల నిర్వహణ ప్రాజెక్ట్ అమలు చేయుటకు 3000 చ. అడుగులు. ఈ స్థలమును అజిత్ సింగ్ నగర్ యందు గల ట్రాన్స్ఫర్ స్టేషన్ దగ్గరలో Revenue Ward No.15, Block No.10, NTS No.3 (Old Survey No.17/P), ముత్యాలంపాడుగా గుర్తించి కేటాయించుటకు ప్రతిపాదించడమైనది.

G.O.Ms.No.56, MA&UD Dept., Dt.05-02-2011 ప్రకారము 756 చ. గజాలకు గాను, లీజు విలువను ఒక నెలకు రూ.1,21,451/- గా తీసుకొనబడినది.

కావున పైన తెలిపిన 2 ప్రాజెక్ట్స్ కు అవసరమగు 756 చ.గజాల స్థలమును పైన తెలిపిన స్థలము వివరములతో M/s. Green Waves Environmental Solutions, Vizag వారికి రూ.1,21,451/- నెలవారి లీజుకు కేటాయించుటకు మరియు వారికి LoA ద్వారా పనిని 1 సంవత్సర కాలపరిమితికి అప్పగించుటకు అనగా ఎలక్ట్రానిక్-వ్యర్ధములను రూ.20/- / Kg + పన్నులు మరియు పూల వ్యర్ధములకు లాభములలో 25% వాటాను నగరపాలక సంస్థకు చెల్లించుటకు మరియు 756 చ. గజాల స్థలమును కేటాయించుటకు ప్రభుత్వము వారి అనుమతి కోరుటకు ఫైలును కౌన్సిల్ ద్వారా సమర్పించుటకు మరియు ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(ఆర్.సి.ఎ.సి.పి-118585/2020)

277/277- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గ పరిధిలో గౌరవ ఎం.ఎల్.ఏ శ్రీ మల్లాది విష్ణు గారు పాద యాత్ర నిర్వహించినప్పుడు గమనించదగిన అంశంగా సెంట్రల్ నియోజక వర్గ ఉత్తర భాగం వేగంగా విస్తరిస్తున్నట్లుగా గమనించటమైనదనియు మరియు కాలనీలు, మాల్స్, అపార్టుమెంట్లు ద్వారా ప్రజానీకం పెరుగుట వలన తరచూ వాహనాల రాకపోకలు నిలిచిపోతున్నాయనియు ప్రజలు తమ గమ్యమును చేరుటలో చాలా ఇబ్బందులు పడుచున్నారని తెలియజేయుచూ, ప్రధానముగా గల బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ లు సింగ్ నగర్ ప్రాంతమునకు దూరముగా వున్నాయని, తదుపరి ప్రభుత్వము వారు సింగ్ నగర్ ఏరియాకు దగ్గర లో గల గ్రామములలో క్రొత్తగా లేఅవుట్లు పేద ప్రజల కొరకు ఏర్పాటు చేయుటకు

మరియు గుణదల మరియు వాంబే కాలనీల నందు రోడ్ ఓవర్ బ్రిడ్జి ల (ROB) నిర్మాణము చేపట్టు అంశము పరిశీలనలో ఉన్నది. ఈ రెండు (ROB)ల నిర్మాణము పూర్తి అయినట్లయితే సెంట్రల్ నియోజక వర్గ ఉత్తరము వైపు రహదారులపై చాలా రద్దీ పెరుగు అవకాశము కలదు. పాయకాపురం, సింగ్ నగర్ ఏరియాల గుండా ఇతర రాష్ట్రాలకు వెళ్ళుటకు ఇన్నర్ రింగ్ రోడ్డు రామవరప్పాడు నుండి చనుమోలు వెంకట్రావు ఫ్లై ఓవర్ బ్రిడ్జి ద్వారా వెళ్ళుటకు మరియు సదరు ఏరియా నుండి విశాఖపట్నం నుండి హైదరాబాద్ వెళ్ళుటకు అవకాశము గలదని వారి లేఖ నెంబరు 0042/2021/Gen, తేది: 07-04-2021 ద్వారా తెలియజేసియున్నారు.

కావున పై విషయములను పరిగణనలోకి తీసుకొని వాంబే కాలనీ నందు ఒక మినీ బస్ స్టేషన్ ఏర్పాటు చేయుటకు గాను ఎకర 2.0 సెంట్లు భూమిని మినీ బస్ స్టేషన్ నిర్మాణము కొరకు కేటాయించవలసినదిగా కోరియున్నారు.

అందుపై వాంబే కాలని ప్రాంతమును పరిశీలించగా టౌన్ సర్వే రికార్డుల ప్రకారము ఎన్.టి.ఎస్.3, రెవెన్యూ వార్డు నెంబరు 15, బ్లాకు నెంబరు 10 నందు గల నగర పాలక సంస్థ స్థలమును ప్రజా ప్రయోజాలను దృష్టిలో వుంచుకొని ఎకర 2.0 సెంట్లు స్థలము కేటాయించుటకు అనుకూలముగా కలదని తెలియజేసియున్నారు.

కావున వాంబే కాలని ప్రాంతము లోని ఎన్.టి.ఎస్.3, రెవెన్యూ వార్డు నెంబరు 15, బ్లాకు నెంబరు 10 నందు గల ఎకర 2.0 సెంట్లు స్థలము నగరపాలక సంస్థ స్థలమును ప్రజా ప్రయోజాల దృష్ట్యా కేటాయించుటకు గాను గౌరవ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి2-105372/2021)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

విజయవాడ నగరపాలక సంస్థ,
తేది:    -04-2021.

**" ఎర్రాట "**

ది.17-04-2021న జరుగబోవు "సాధారణ సర్వ సభ్య సమావేశపు ఎజెండా" లోని పేజి నెం.6 నందు అంశము నెం.10/10 నందు ఈ క్రింద పేర్కొన్న విధముగా పొరపాటుగా ప్రింట్ చేయడమైనది:

| | | | |
|---|---|---|---|
| 1) | **ప్రాధమిక & ప్రాధమికోన్నత పాఠశాలలకు** : | | |
| | 92 నెంబర్లు X 8,000/- నెలకు X 2 నెలలకు | = | రూ. 14,72,000/-లు |
| 2) | **ఉన్నత పాఠశాలలకు** : | | |
| | 105 నెంబర్లు X 9,000/- నెలకు X 2 నెలలకు | = | రూ. 18,90,000/-లు |
| | మొత్తం ఖర్చు: | = | రూ.33,62,000/- లు |

అందులకు బదులుగా ఈ క్రింద పేర్కొన్న విధముగా చదువుకొనవలసినదిగా గౌరవ మేయరు గారిని, డిప్యూటీ మేయర్ గారిని, గౌరవ సభ్యులను మరియు ఎక్స్-అఫిషియో సభ్యులందరినీ కోరడమైనది.

| | | | |
|---|---|---|---|
| 1) | **ప్రాధమిక & ప్రాధమికోన్నత పాఠశాలలకు** : | | |
| | 92 నెంబర్లు X 8,000/- నెలకు X 2 నెలలకు | = | రూ. 14,72,000/-లు |
| 2) | **ఉన్నత పాఠశాలలకు** : | | |
| | 105 నెంబర్లు X 8,000/- నెలకు X 2 నెలలకు | = | రూ. 16,80,000/-లు |
| | మొత్తం ఖర్చు: | = | రూ.31,52,000/- లు |

**మరియు**

అడిషనల్ ఎజెండా U/s.88 (J) లోని పేజి నెం.2 నందు అంశము నెం.266/266 నందు ఈ క్రింద పేర్కొన్న విధముగా పొరపాటుగా ప్రింట్ చేయడమైనది:

**<u>WRONGLY SHOWING IN THE SUBJECT NO.266/266 IN 88J COUNCIL SUPPLEMENTARY AGENDA</u>**

<table>
<tr><td colspan="5">• Draft proposals (ADP) for 15th Finance Commission Grant – Million Plus Cities – 1st Instalment "Grant towards Ambient Air Quality Improvement at Vijayawada"</td></tr>
<tr><th>S.No</th><th>Name of the Work</th><th>Estimate Amount (Rs in Crores)</th><th>Code No. as per format</th><th>Executing Agency</th></tr>
<tr><td>1</td><td>Installation & Commissioning of CAAQM Station -1 No.</td><td>1.00</td><td>CB 1.1</td><td rowspan="3">APPCB</td></tr>
<tr><td>2</td><td>Source Apportionment Study</td><td>0.26</td><td>CB 3.1 & CB 3.3</td></tr>
<tr><td colspan="2" align="right">Sub Total</td><td>1.26</td><td></td></tr>
<tr><td>3</td><td>Steps for promoting battery operated vehicles like e-Rickshaw/e-Cart (Electrical mobility with battery charging cum swapping stations for 3-Wheelers at 3 locations)</td><td>1.20</td><td>VE 6.7</td><td rowspan="2">NREDCAP</td></tr>
<tr><td colspan="2" align="right">Sub Total</td><td>1.20</td><td></td></tr>
<tr><td>4</td><td>Procurement of Air Quality Monitoring System (IMB) with Sensors – 15 no.</td><td>5.00</td><td>CB 1.1</td><td rowspan="7">MA & UD (VMC)</td></tr>
<tr><td>5</td><td>Providing Water Fountain at major traffic intersections - Sitara Junction, BRTS Road, Varadhi, HT line Road.</td><td>1.22</td><td>RD 1.9</td></tr>
<tr><td>6</td><td>Procurement of Mechanical sweepers to remove road dust/silt regularly – 3 no.</td><td>1.50</td><td>RD 1.6</td></tr>
<tr><td>7</td><td>Providing end-to-end paving to KT Road, CK Reddy Road, Mahanadu Road</td><td>9.00</td><td>RD 1.7</td></tr>
<tr><td>8</td><td>Immediate lifting of solid waste generated from desilting and cleaning of municipal drains for its disposal (Procurement of Open Drain Desilting Machine (Nalaman) - 4no.</td><td>1.20</td><td>RD 1.1</td></tr>
<tr><td>9</td><td>Creation of green buffers along the traffic corridors and their maintenance<br>Canal Greenery of Ryves Canal near BRTS road, Eluru Canal – Govt. press to Madhura nagar Fly over; Eluru locks to Meesala Rajeswararao Bridge, Devi Nagar Budameru Bridge to Madhura nagar. Bandar Canal – At Krishna Lanka Police station, YV Rao Hospital DP station to Venkateswara Temple</td><td>10.00</td><td>RD 2.2</td></tr>
<tr><td colspan="2" align="right">Sub Total</td><td>27.92</td><td></td></tr>
</table>

| | | | | |
|---|---|---|---|---|
| 10 | Capacity Building-Training & skill development (1%) | 0.31 | CB 3.3 & CB 4.1 | **Police Dept/ MA&UD** |
| 11 | Public Outreach: Launch of public awareness campaigns (1%) for air pollution control, etc. | 0.31 | VE 8, PO 1.2, PO 1.4 | |
| | **Total** | **31.00** | | |

అందులకు బదులుగా ఈ క్రింద పేర్కొన్న స్టేట్మెంట్ ను చదువుకొనవలసినదిగా గౌరవ మేయరు గారిని, డిప్యూటీ మేయర్ గారిని, గౌరవ సభ్యులను మరియు ఎక్స్-అఫిషియో సభ్యులందరినీ కోరడమైనది.

**CORRECT TABLE ITEM NO.266/266 IN 88J COUNCIL SUPPLEMENTARY AGENDA:**

- **Draft proposals (ADP) for 15th Finance Commission Grant – Million Plus Cities – 1st Instalment "Grant towards Ambient Air Quality Improvement at Vijayawada"**

| S. No | Name of the Work | Estimate Amount (Rs. in Crores) | Code No. as per format | Executing Agency |
|---|---|---|---|---|
| 1 | Installation & Commissioning of CAAQM Station -1 No. | 1.00 | CB 1.1 | **APPCB** |
| 2 | Source Apportionment Study | 0.26 | CB 3.1 & CB 3.3 | |
| | **Sub Total** | **1.26** | | |
| 3 | Steps for promoting battery operated vehicles like e-Rickshaw/e-Cart (Electrical mobility with battery charging cum swapping stations for 3-Wheelers at 3 locations) | 1.20 | VE 6.7 | **NREDCAP** |
| | **Sub Total** | **1.20** | | |
| 4 | Procurement of Air Quality Monitoring System (IMB) with Sensors – 15 no. | 5.00 | CB 1.1 | **MA & UD (VMC)** |
| 5 | Providing Water Fountain at major traffic intersections at various places in VMC area | 1.22 | RD 1.9 | |
| 6 | Procurement of Mechanical sweepers to remove road dust/silt regularly – 3 no. | 1.50 | RD 1.6 | |
| 7 | Providing end-to-end paving to various important roads in VMC area | 9.00 | RD 1.7 | |
| 8 | Immediate lifting of solid waste generated from desilting and cleaning of municipal drains for its disposal (Procurement of Open Drain Desilting Machine (Nalaman) - 4no. | 1.20 | RD 1.1 | |
| 9 | Creation of green buffers along the traffic corridors canals bunds and their maintenance in VMC area | 10.00 | RD 2.2 | |
| | **Sub Total** | **27.92** | | |

| | | | | |
|---|---|---|---|---|
| 10 | Capacity Building-Training & skill development (1%) | 0.31 | CB 3.3 & CB 4.1 | **Police Dept./ MA&UD** |
| 11 | Public Outreach: Launch of public awareness campaigns (1%) for air pollution control, etc. | 0.31 | VE 8, PO 1.2, PO 1.4 | |
| | **Total** | **31.00** | | |

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

నకలు: మేయర్ గారికి.
,, డిప్యూటీ మేయర్ గారికి.
,, అడిషనల్ కమీషనర్ (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ మరియు అందరు అధికారులకు,
,, కమీషనర్ గారికి,
,, నోటీసు బోర్డునకు.

## ది.17-04-2021శనివారం ఉదయం గం.10-30 ని.లకు జరిగిన

## విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు

## సభ్యుల హాజరు

1) శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి,
మేయరు మరియు సభాధ్యక్షులు.

2) శ్రీమతి బెల్లం దుర్గ,
డిప్యూటీ మేయరు.

3) శ్రీమతి ఉద్దంటి సునీత
4) శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి
5) కుమారి భీమిశెట్టి ప్రవళ్ళిక
6) శ్రీ కలపాల అంబేద్కర్
7) శ్రీమతి మెరకనపల్లి మాధురి
8) శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి
9) శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ
10) శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
11) శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్
12) శ్రీ చింతల సాంబశివ రావు
13) శ్రీ తంగిరాల రామిరెడ్డి
14) శ్రీ వెంకట సత్యనారాయణ
15) శ్రీ తాటిపర్తి కొండారెడ్డి
16) శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి
17) శ్రీమతి కుక్కల అనిత
18) శ్రీమతి వలభనేని రాజేశ్వరి
19) శ్రీమతి వీరమాచనేని లలిత
20) శ్రీ కొంగితల లక్ష్మీపతి
21) శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానా రెడ్డి
22) శ్రీమతి పెనుమత్స శిరీష
23) శ్రీ చన్నగిరి రామమోహన రావు
24) శ్రీ వల్లూరి ఎన్.డి.ఎస్.ఎస్.మూర్తి
25) శ్రీమతి బండి శివ శక్తి నాగేంద్ర పుణ్యశీల
26) శ్రీమతి బలసాని మణిమ్మ
27) శ్రీ బాలి గోవిందు
28) శ్రీ మండెపూడి చటర్జీ
29) శ్రీమతి షేక్ రహమతున్నీసా
30) శ్రీ గుడివాడ నరేంద్ర రాఘవ
31) శ్రీ యరడ్ల ఆంజనేయ రెడ్డి
32) శ్రీ మొహమ్మద్ ఇర్ఫాన్
33) శ్రీమతి పడిగపాటి చైతన్య రెడ్డి
34) శ్రీ బాపటి కోటిరెడ్డి
35) శ్రీమతి మైలవరపు రత్నకుమారి
36) కుమారి మైలవరపు మాధురీ లావణ్య
37) శ్రీమతి అత్తలూరి ఆదిలక్ష్మి
38) శ్రీ బుల్లా విజయకుమార్
39) శ్రీ బోయి సత్యబాబు
40) శ్రీ మరుపిళ్ళ రాజేష్
41) శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు
42) శ్రీ మహదేవ్ అప్పాజీ రావు
43) శ్రీ అబ్దుల్ అకీబ్ అర్షద్
44) శ్రీ శీరంశెట్టి పూర్ణచంద్ర రావు
45) శ్రీ యలకల చలపతిరావు
46) శ్రీమతి అవుతు శ్రీశైలజ
47) శ్రీ మొహమ్మద్ షాహీనా సుల్తానా
48) శ్రీ కంచి దుర్గ
49) శ్రీమతి ఉమ్మడి రమాదేవి
50) శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి
51) శ్రీమతి మాడుగుల తిరుపతమ్మ
52) శ్రీమతి యరగొర్ల తిరుపతమ్మ

<u>ఎక్స్-అఫీషియో సభ్యులు:</u>

1) శ్రీ వెలంపల్లి శ్రీనివాస రావు,
విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు
మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు.

2) శ్రీ మల్లాది విష్ణువర్ధన్,
విజయవాడ మధ్య నియోజకవర్గ శాసన సభ్యులు.

సభకు గౌరవ మేయరు శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి గారు అధ్యక్షత వహించినారు.

**సంతాప తీర్మానములు:**

1) విజయవాడ నగరపాలక సంస్థ కార్పోరేషన్ లో ది.03-07-2014 నుండి ది.02-07-2019 వరకు 43వ డివిజన్ కార్పోరేటరుగా పనిచేసిన శ్రీమతి కొండపల్లి అనసూయ దేవి గారు ది.13-11-2019న దివంగతులయినారు.

2) విజయవాడ నగరపాలక సంస్థగా మారిన తొలి కార్పోరేషన్ లో మొట్టమొదటి కార్పోరేటరు గాను మరియు పశ్చిమ నియోజక వర్గం ఎం.ఎల్.ఎ గాను పనిచేసిన శ్రీ షేక్ నాజర్ వలి గారు ది.19-05-2020న దివంగతులయినారు.

3) విజయవాడ నగరపాలక సంస్థ కార్పోరేషన్ లో ది.03-07-2014 నుండి ది.02-07-2019 వరకు 45వ డివిజన్ కార్పోరేటరుగా పనిచేసిన శ్రీ ఆత్కూరి రవికుమార్ గారు ది.14-12-2020 న దివంగతులయినారు.

4) విజయవాడ నగరపాలక సంస్థ కార్పోరేషన్ లో ది.03-07-2014 నుండి ది.02-07-2019 వరకు 23వ డివిజన్ కార్పోరేటరుగా పనిచేసిన శ్రీ గొరిపర్తి వెంకట నరసింహారావు గారు ది.14-12-2020న దివంగతులయినారు.

5) విజయవాడ నగరపాలక సంస్థగా మారిన తొలి కార్పోరేషన్ లో మొట్ట మొదటి కార్పోరేటరు గాను, డిప్యూటీ మేయరు గాను మరియు పశ్చిమ నియోజక వర్గం ఎం.ఎల్.ఏ గాను పనిచేసిన శ్రీ కాకర్లపూడి సుబ్బరాజు గారు ది.16-04-2021న దివంగతులయినారు.

6) విజయవాడ నగరపాలక సంస్థ కార్పోరేషన్ లో కార్పోరేటరుగా (1995 సం.) పనిచేసిన శ్రీమతి అండమాని పాపారత్నం గారు దివంగతులయినారు.

7) విజయవాడ నగరపాలక సంస్థ కార్పోరేషన్ లో కార్పోరేటరుగా (1995 సం.) పనిచేసిన శ్రీ ఫణుకు శేషగిరిరావు గారు దివంగతులయినారు.

8) విజయవాడ నగరములో ఆంధ్రజ్యోతి పత్రికలో ఎడిటర్ గాను, సభా కార్యక్రమాల యందు ప్రముఖ వక్తగా మరియు పాత్రికేయుడు గాను పనిచేసిన పద్మశ్రీ తుర్లపాటి కుటుంబరావు గారు దివంగతులయినారు.

9) విజయవాడ నగరపాలక సంస్థ కార్పోరేషన్ లో కార్పోరేటరుగా (1981 సం.) పనిచేసిన శ్రీమతి కొలుకు సరోజినీ గారు దివంగతులయినారు.

పైన తెలియజేసిన గౌరవ కార్పోరేటర్లు, మాజీ M.L.A. లకు మరియు పాత్రికేయుల ఆత్మకు శాంతి కలగాలని మరియు వారి కుటుంబ సభ్యులకు ఈ కౌన్సిల్ సమావేశము ద్వారా ప్రగాఢ సానుభూతిని తెలియజేయుచున్నాము.

| | |
|---|---|
| 1/1 | ప్రశ్నలు – జవాబులు. |
| 2/2 | వాయిదా వేయడమైనది. |
| 3/3 | వాయిదా వేయడమైనది. |
| 4/4 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 5/5 | ధృవపరచడమైనది. |
| 6/6 | వాయిదా వేయడమైనది. |
| 7/7 | వాయిదా వేయడమైనది. |
| 8/8 | వాయిదా వేయడమైనది. |
| 9/9 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 10/10 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |

గౌ॥ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గారి సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ కరోన కట్టడిలో అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు, ప్రస్తుతం మన విజయవాడ నగరంలో కరోన సెకండ్ వేవ్ విజృంభిస్తున్న తరుణంలో కౌన్సిల్ సమావేశము నందు గల గౌరవ కార్పోరేటర్ల యొక్క ప్రతిపాదనలన్నియు ఆఫీస్ రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

| | |
|---|---|
| 11/11 నుండి 265/265 వరకు | ఆఫీస్ రిమార్కులు కోరడమైనది. |

**సెక్షన్ 88(జె) అజెండా నందలి అంశములు**

| | |
|---|---|
| 266/266 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 267/267 | ఆఫీసు సూచన ఆమోదించుతూ ర్యాటిపై చేయడమైనది. |
| 268/268 | ఆఫీసు సూచన ఆమోదించుతూ ర్యాటిపై చేయడమైనది. |
| 269/269 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 270/270 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 271/271 | రికార్డు చేయడమైనది. |
| 272/272 | వాయిదా వేయడమైనది. |

**కార్పోరేషన్ చట్టములోని సెక్షన్ – 88 (కె) ననుసరించి కమీషనర్ గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

| | |
|---|---|
| 273/273 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 274/274 | విజయవాడ నగరపాలక సంస్థ 2021-2022 బడ్జెట్ నందు నీటి సరఫరాకు చూపించిన నిధుల నుండి ఖర్చు చేయుటకు ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 275/275 | విజయవాడ నగరపాలక సంస్థ 2021-2022 బడ్జెట్ నందు నీటి సరఫరాకు చూపించిన నిధుల నుండి ఖర్చు చేయుటకు ఆమోదించడమైనది. |
| 276/276 | వాయిదా వేయడమైనది. |
| 277/277 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |

గౌరవ మేయరు గారి ప్రకటనతో మధ్యాహ్నం గం.12-30 ని.లకు సమావేశము ముగిసినది.

సం./- రాయన భాగ్యలక్ష్మి,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.